మనం హైదరాబాద్

ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 16



'మన నగరం' కార్య క్రమంలో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, నాయకులు, తదితరులు

చెత్తను విడదీద్దాం..

అద్భుతాలు సృష్టిద్దాం..

- జవహర్‌నగర్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు
- తాగునీరు, కరెంటు సమస్యలను నివారించాం
- 'జలం – జీవం' పేరుతో ఇంకుడు గుంతలు
- ఇంకుడు గుంతల కోసం 6నెలలు స్పెషల్ డ్రైవ్
- నిర్లక్ష్యం చేస్తే అధికారులది కూడా బాధ్యతే..
- గ్రేటర్ రోడ్లను చక్కదిద్దే కార్యక్రమం షురూ
- 'మా ఇంటి నేస్తం'లో వీధికుక్కలను దత్తత తీసుకోవాలి
- పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు పిలుపు

'మనం' తోనే మార్పు సాధ్యం..!

హైదరాబాద్ సిటీ,(మనం న్యూస్)

ఇళ్లలో వెలువడే చెత్తను తడి, పొడి చెత్తగా విడదీయడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని రాష్ట్ర మున్సిపల్,ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. మియాపూర్‌లో శనివారం నిర్వహించిన 'మన నగరం' కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. నగర మేయర్ బొంతు రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ ప్రసంగిస్తూ నగరవాసుల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వం అమలుచేసే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుందని స్పష్టం చేశారు. స్వచ్ఛ హైదరాబాద్‌కు తడి, పొడి చెత్తను వేరు చేయడానికి రాష్ట్రంలో ఏ నగరంలోలేని విధంగా హైదరాబాద్ నగరవాసులకు ఇంటింటికి రెండు డస్ట్‌బిన్ల చొప్పున 44లక్షలు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఈ డస్ట్‌బిన్లలో తడి, పొడి చెత్త కాకుండా పప్పులు, ఇతర నిత్యావసర

మిగతా 2లో...

రెగ్యులరైజేషన్ చేయాలని మున్సిపల్ కార్మికుల

మహా ప్రదర్శన

కనీస వేతనం పెంచాలని డిమాండ్

హైదరాబాద్ సిటీ, జనవరి 6(మనం న్యూస్): కాంట్రాక్టు వ్యవస్థను కొనసాగిస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష ప్రదర్శించడం అన్యాయమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సాయిబాబా అన్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ఉన్న మున్సిపల్ కార్మికుల జీతం పెంచకుండా ప్రభుత్వం కాలం గడుపుతోందని ఆయన మండి పడ్డారు. తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ (సీఐటీయూ) రాష్ట్ర రెండో మహాసభల్లో భాగంగా శనివారం మున్సిపల్ కార్మికుల మహాప్రదర్శన జరిగింది. అనంతరం బాగ్‌లింగంపల్లిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కమర్‌అలీ అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడారు. జీతాలు పెంచకపోవడం అన్యాయమని సాయిబాబా విమర్శించారు.



నేడు జాంబాగ్ యాదవ సంఘంలో

ఉచిత వైద్యశిబిరం

హైదరాబాద్, జనవరి 6(మనంన్యూస్) నేడు జాంబాగ్‌యాదవ సంఘం కార్యాలయంలోని ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 9గంటల నుండి మధ్యాన్నం 3 గంటల వరకు అగర్వాల్ మానవసేవ మంచ్ సారధ్యంలో ఉచిత వైద్యం పరీక్షలు చికిత్సలు జరుగుతాయని బోయిన మల్లేష్‌యాదవ్ ,తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత యాదవసంఘం నాయకులు హాజరవుతారని ఈ వైద్యశిబిరానికి అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.

9 నుంచి ఉమ్మడి మండల స్థాయి బ్యాంకర్ల సమావేశాలు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్: ఎస్సీ,ఎస్టీ , బీసీ, మైనారిటి , ఇతర సంస్థల ద్వారా యూనిట్ల గ్రౌండింగ్ నిమిత్తం జనవరి 9 నుండి ఉమ్మడి మండల స్థాయి బ్యాంకర్ల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం. భుజంగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న శామీర్‌పేట, కీసర మండలాలకు సంబంధించి మేడ్చల్ ఎంపీడీఓ కార్యాలయంలో, ఈనెల 11న మేడ్చల్, డుండిగల్, బాచ్‌పల్లి మండలాలలకు సంబంధించి మేడ్చల్ ఎంపీడీఓ కార్యాలయాలలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈనెల 18న అల్వాల్, కాప్రా మండలాలకు పంబంధించి కాప్రా జీహెచ్ఎంసీ కార్యాలయంలో, 19న కుత్బుల్లాపూర్, బాలానగర్ మండలాలకు సంబందించి కుత్బుల్లాపూర్ జీమెచ్ఎంసీ కార్యాలయంలో , ఈ నెల 20న కూకట్ పల్లి మండలానికి సంబంధించి మూసాపేట జీహెచ్ఎంసీ కార్యాలయంఒల, మల్కాజిగిరి, ఉప్పల్ మండలాలకు సంబంధించి ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాల యంలో బ్యాంకర్ల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావే శాలు మధ్యాహ్నం 3.30 గంటలకు జరుగుతాయని, ఆయా పరిధిలోని బ్యాంకర్లు తప్పని సరిగా హాజరు కావాలని , ఎంపీడీఓలు , తహసీల్థార్లు, డిప్యూటి మున్సిపల్ కమిషనర్లు , ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

పాత ఫీజులనే వసూలు చేయాలి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ : మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, సిబిఎస్ ఇ/ ఐసిఎస్ఇ/ ఐబి/ కెం బ్రిడ్జి పాఠశాలలు యజమానులు ప్రభుత్వ ఆదేశాల ప్రాకారం 2018-19 విద్యా సంవత్సరానికి గాను పాత ఫీజులను వసూలు చేయాలని మేడ్చల్‌జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరంలో అమలులో ఉన్న ఫీజులను మాత్రమే (ప్రభుత్వం తదుపరి ఆదేశాలు ఇచ్చు వరకు) వసూలు చేయాలని, ఈ ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు.

అస్తమా వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి మృతి

ఉప్పల్ , జనవరి 6 (మనం న్యూస్) : ఐదు సంవత్సరాలుగా అస్తమా వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తి తీవ్రంగా దగ్గు రావడంతో సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రికి 108లో తరలించగా చికిత్స పొందు తూ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సంఘటన వివరాల ప్రకారం రామంతాపూర్‌కు చెంది న శంకర్ (60) సంవత్సరాలు. గత ఐదు సంవత్సరాలుగా అస్తమా వ్యాధితో బాధపడుతుండడంతో శనివారం తీవ్ర ఇబ్బంది కావడంతో ఆయనను చికిత్స కోసం అంబులెన్స్‌లో సికిందరాబాద్ ఆసుపత్రికి తరలించడగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు , మృతుడు కుమారు డు మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొ ని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించిన ట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

ఉప్పల్ జోన్,జనవరి 6 (మనంన్యూస్) : ఆరోగ్యం బాగలేక జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సంఘటన వివరాల ప్రకారం చిల్కానగర్‌లోని ఆదర్శ నగర్‌లోని నివాసం ఉంటున్న మహేష్ (20) సంవత్సరాలు. క్యాటరింగ్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాగా అతని ఆరోగ్యం బాగలేక పోవడంతో ఇంట్లో ఎవరులేని సమయంలో శనివారం తెల్లవారు జాము న ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపా రు. బంధువులు భిక్షమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఈ మేరకు పోలీసులు శవపంచనామా చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని సికిందరాబాద్ గాంధీ ఆసపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అద్భుతాలు సృష్టిద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

వస్తువులను నిల్వ చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. మార్పు అనేది మనం అనే భావన తోనే మొదలవుతుందని, ఇందుకుగాను మన ఇంటి నుంచే తడి, పొడి చెత్త వేరు చేయడం, ఇంటిలో కంపోస్ట్ పిట్లను ఏర్పాటు చేయడం, ఇంకుడు గుంతలను నిర్మించుకోవడం చేయాలని కేటీఆర్ కోరారు. తడి, పొడి చెత్త ద్వారా తడి చెత్తను సేంద్రియ ఎరువులను తయారు చేయడం, పొడి చెత్తతో విద్యుత్ ఉత్పత్తికిగాను జవహర్‌నగర్ 20 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

నగర నిర్వహణ కేవలం జీహెచ్ఎంసీ, ఎమ్మెల్యే కార్పొరేటర్లతోనే సాధ్యం కాదు..

కోటికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్‌లో సిటీ జనాభాకు నగర నిర్వహణ కేవలం జీహెచ్ ఎంసీ, ఎమ్మెల్యే కార్పొరేటర్లతోనే సాధ్యం కాదని, తప్పనిసరిగా నగర మౌలిక సదుపాయాల నిర్వహ ణలో పౌరుల భాగస్వామ్యం ఉండాలని మంత్రి స్ప ష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో తాగునీటి కొరత, విద్యుత్ కోతలను పూర్తిగా నివారించామని రాబోయే రోజుల్లో భూగర్భ జలాల సమస్యతో నీటి ఎద్దడి రాకుండా ప్రతి ఇంటిలో విధిగా ఇంకు డు గుంతలు నిర్మించే కార్యక్రమాన్ని చేపడుతున్నా మని తెలిపారు. 'జలం-జీవం' అనే పేరుతో హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛ హైదరాబాద్‌లో చేసిన 400 యూనిట్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి వంద శాతం ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. చట్టాలను రూపొందించారు.. కానీ వాటిని అమలు చేయడం లేదని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యాని ంచారు. అలాంటి పరిస్థితి గ్రేటర్ హైదరాబాద్‌లోనే మరీ ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. నగరంలో 300 స్క్వేర్ ఫీట్స్ నిర్మాణాల్లో ఇంకు డుగుంతలను తప్పకుండా నిర్మించాలని చెప్పారు. అందుకోసం ప్రభుత్వం ఆరునెలల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్పెషల్ డ్రైవ్ తర్వాత కూడా ఇంకుడుగుంతలు నిర్మించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విష యంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని.. అవసరమైతే అధికారులను కూడా బాధ్యులను చేస్తామని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో రోడ్ల పరిస్థితిని చక్కదిద్దే కార్యక్రమం మొదలైందని పేర్కొన్నారు. రోడ్లు వేసి భవనాలు నిర్మించగానే విశ్వనగరం కాదని, హైదరాబాద్ అభివృద్ధికి ప్రజ ల సహకారంతోనే ఏదైనా సాధించవచ్చని మంత్రి పునరుద్ఘాటించారు. నగర శివారు ప్రాంతాల్లో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాన్ని 3,100 కోట్ల రూపాయల వ్యయంతో వచ్చే సంవత్సరం చేపట నున్నట్టు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

జిల్లాలో 550కోట్లతో చెరువుల సుందరీకరణ : మంత్రి మహేందర్‌రెడ్డి

మన నగరం కార్యక్రమానికి హాజరైన రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ చెరువుల సుందరీకరణలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో 550కోట్ల వ్యయంతో చెరువుల అభివృద్ధి చేపట్టి నట్టు పేర్కొన్నారు. కేసీఆర్ పాలనా దక్షతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో నగరాన్ని అగ్రస్థానంలో నిలబెడతాం: మేయర్ రామ్మోహన్

మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే ందుకు ప్రవేశపెట్టిన పలు పథకాలు ఫలితాలు ఉత్తమ ఫలితాలిస్తున్నాయని దీనిలో భాగంగా ఎస్ఆర్‌డీపీలో మొట్టమొదటి అండర్‌పాస్ నిర్మా ణాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ -2018లో హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థా నంలో నిలపడానికి ప్రణాళిక బద్ధంగా కృషిచే స్తున్నామని మేయర్ తెలిపారు.

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడు తూ 'మన నగరం' స్ఫూర్తితోనే నెక్నాంపూర్ తదిత ర చెరువుల్లో స్థానికుల భాగస్వామ్యంతో శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సభలో వివరించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ మన నగరం స్ఫూర్తితోనే 'మనం మారుదాం..మన నగరాన్ని మారుద్దాం' అనే నినాదంతో జీహెచ్ఎంసీలో పలు స్వచ్ఛ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, జలమండలి ఎండీ దాన కిషోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. శేరిలింగంపల్లి సర్కిల్లో ఉత్తమ కాలనీలకు, వివిధ రంగాల్లో స్వచ్ఛ సేవలు అందించిన పలువురిని మంత్రి కేటీ రామారావు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మా ఇంటి నేస్తం' కార్యక్రమంలో భాగంగా వీధి కుక్కపిల్లలను పలువురికి దత్తత ఇచ్చే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

నగరంలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- **సమాచార హక్కు చట్టం కార్యకర్త సూరజ్ కుమార్**

హిమాయత్‌నగర్, జనవరి 06, మనం న్యూస్: నగరంలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలపై సమగ్ర విచారణ జరిపించి అక్రమ కట్టడదారులను కఠినంగా శిక్షించా లని సమాచార హక్కు చట్టం కార్యకర్త బి. సూరజ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో అక్రమ కట్టడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వీటిపై ప్రశ్నిస్తే తనపై పోలీసులు అక్రమ కేసులు బనా యిస్తున్నారని ఆరోపించారు. సితాఫల్‌మండిలోని మేడిబావి వద్ద అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నప్పటికీ జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు పట్టించు కోవడం లేదని అన్నారు. ఈ విషయమై హైకోర్టులో పిటిషన్ వేశానని ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులపై, పోలీసులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిరంతర విద్యుత్తు రైతులకు వరం

- **రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్**

శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న నిరంతర విద్యుత్తు ఒక చారిత్రాత్మక ఘట్టమని శామీర్‌పేట ఎంపీపీ, రాష్ట్ర ఎంపీపీల ఫోరం బొల్లెబోయిన చంద్రశేఖర్‌యాదవ్ శనివారం ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం మంచి శుభపరిణామమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నిరంతర విద్యుత్‌ను రైతులు సద్వినియోగం చేసుకోని పంటలు బాగా పండించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. ముఖ్యమంత్రితో సహా ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ రైతులేనని రైతు బాధ తెలిసిన ప్రజా ప్రతినిధులుగా రైతుల పక్షాన నిలబడ్డారని వివరించారు. అంతేకాకుండా రైతులు దున్నుకోవడానికి ఈ సంవత్సరం నుంచి రూ.4 వేలు ఇస్తుందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని పేర్కొ న్నారు.

నేడు జగన్నాధుడి 9వ వార్షికోత్సవ వేడుకలు

కూకట్‌పల్లి, డిసెంబర్ 6, మనం న్యూస్ : కూకట్‌పల్లిలోని ఇస్కాన్ ఆలయంలో 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే వేడుకలకు బ్రెజిల్, రష్యా, ఆస్ట్రేలియా, అమెరికా నుంచి 20 మంది విదేశీ భక్తులు ప్రత్యేక అతిథులుగా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా జగన్నాథస్వామిని కూకట్‌పల్లి పురవీధుల్లో ఊరేగించనున్నట్లు తెలిపారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

గచ్చిబౌలి, జనవరి 6, మనం న్యూస్ : శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో శనివారం ఘనంగా జరిగాయి. గచ్చిబౌలి డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగస్వామి ఆధ్వర్యంలో నాయకులు భారీగా తరలివచ్చి పూలమాలలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, సేవాదళ్ చైర్మన్ వినోద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న

వనస్థలిపురం, జనవరి 06, మనంన్యూస్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ హరిహర పురం కాలనీలో రూ. 18 లక్షల జీహెచ్ఎంసీ నిధుల వ్యయంతో స్థానిక కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మిప్రసన్నరామ్మోహన్‌గౌడ్ శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. పటణాలు, మున్సిపల్ కాలనీలకు మౌళిక సదుపాయాలను కల్పించడానికి కృత నిశ్చయంతో పనిచేస్తుందని ఆమె తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జీహెచ్ఎంసీకి రూ. 450 కోట్ల నిధులు కెటాయించడం జరిగిందని అందులో భాగంగానే సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీల నిర్మాణం చెపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘునందన్‌గౌడ్ కాలనీ ప్రతినిధులు సురేష్, డా|| ఎన్ఎంరెడ్డి, లీడర్ యాదయ్యా, వరలక్ష్మి, సరళ, ఈశ్వర్‌రావు, వార్డు కమిటీ సభ్యులు ఇంద్రారెడ్డి, రాధిక, టీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ మహిళ ఉపాధ్యాక్షురాలు నిర్మలాదేవి, వార్డు మెంబర్ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్మిట్ పొందిన నెలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

– ఆర్‌టీఓ నాగరాజు

ఎల్బీనగర్, జనవరి 06, మనం న్యూస్: మోటారు వాహన యజమానులు తమ వాహనాలను రవాణ శాఖ నుండి పర్మిషన్ పొందిన నెలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మలక్‌పేట ఆర్‌టీఓ ఏ.నాగరాజు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌లు జి.ప్రభాకర్, కె. జోశ్వపాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణ శాఖ ఆధ్వర్యంలో శనివారం మలక్‌పేట ఆర్‌టీఓ కార్యాలయంలో మోటారు వాహన దారులు, కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్టం 1961 నిబంధన 8 ప్రకారం ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదిలో నమోదు పత్రాన్ని రెనివల్ చేసుకోవాలని పేర్కొన్నారు. రెనివల్ చేసుకోని యెడలా కార్మిక శాఖచే చట్టరిత్యా చర్యలు తీసుకోబడునని వారు తెలిపారు. సెక్షన్ 31 ప్రకారం రూ. 500 జరిమాన లేదా 3 నెలల వరకు జైలు శిక్ష లేదా ఈ రెండు విధించబడునని తెలిపారు. ప్రతి మోటారు వాహన యజమాని ప్రతి సంవత్సరం రెనివల్ చేసుకునే టైంలో నిర్ణీత రుసుముతో పాటు విధిగా లేబర్ వెల్ఫేర్ ఫండ్‌ను చెల్లించాలని పేర్కొన్నారు. ఈ వెల్ఫేర్ ఫండ్‌ని రవాణా కార్మికుల సంక్షేమం కొరకు వర్తించే విధంగా అందచేయబడుతాయని తెలిపారు. రాష్ట్ర మోటారు వాహన చట్టం 13 (ఏ) ప్రకారం కార్మిక శాఖ ద్వారా జారీ చేసిన నమోదు పత్రం ఉన్న యెడలనే మోటారు వాహన పన్ను రశీదు (టాక్స్ టోకెన్) ఉన్నవారినే వాహనం రోడ్డుపై నడపడానికి పరిమిషన్ ఉంటుందని తెలిపారు..



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌టీఓ ఏ.నాగరాజు,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌లు

కార్మిక శాఖలో నమోదు చేసుకొనే విధానం ...

మోటారు రవాణా సంస్థ యజమాని తమ వివరాలను కార్మికశాఖ వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. లేబర్. తెలంగాణ.గౌవ్.ఇన్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకొని నిర్ణీత అధికారి నుండి నమోదు సర్టిఫికెట్ పొందవచ్చునని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సీ.సీ, బస్సు ఓనర్స్ అసోసియేషన్, టావేల్ బస్సుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయండి



దైనందినిని ఆవిష్కరిస్తున్న పాఠశాల విద్యాకమిషనర్ జి.కిషన్

గడ్డిఅన్నారం, జనవరి 06, మనంన్యూస్: ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రాథమిక ఉపాధ్యాయులందరు పాటుపడాలని పాఠశాల విద్యా కమిషనర్ జి.కిషన్ కోరారు. ఆయన శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం, మేడ్చల్ జిల్లా శాఖ దైనందినిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్య మనిషి జీవితానికి దిశా, దశను నిర్దేశిస్తుందని , ఆ పునాది పటిష్టంగా ఉంటే ఆ పిల్లల జీవితాలు బంగారు బాటలో పయనిస్తాయని, తల్లిదండ్రుల తరువాత రెండవ తల్లిదండ్రులు ప్రాథమిక ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ఆంగ్ల మాధ్యమం ద్వారా ఈ సంవత్సరంలో విద్యా ర్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఇదే ఒరవడిని కొనసాగించి వచ్చే విద్యాసంవత్సరంలో అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం ప్రధాన కార్యదర్శి బి.నారాయణరాజు, మెడ్చల్ జిల్లా అధ్యక్షురాలు పి.నిర్మల, ప్రధాన కార్యదర్శి కె.బిక్షపతి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కార్యదర్శి కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌ల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

వనస్థలిపురం, జనవరి 06, మనంన్యూస్: రిజిస్ట్రేషన్‌ల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మిప్రసన్న వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎన్‌రెడ్డి డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ, సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్, బీఎన్‌రెడ్డినగర్, శ్రీకృష్ణదేవరాయ నగర్‌వ, వైదేహినగర్, శ్రీరాంనగర్ కాలనీలోని ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్‌పై నిషేదం ఉండటంవలన ప్రభుత్వం నిర్మించే ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరుకాక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని కోరారు.ఈ విషయంపై మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ ఈనెల 11 లేదా 12న రెవెన్యూ శాఖ మంత్రి మహమూద్అలీ సమయాన్ని తీసుకొని సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలి



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సామస్వప్నసుందర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 06, మనంన్యూస్ : ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ సామస్వప్న సుందర్‌రెడ్డి శనివారం సింగరేణి కాలనీలోని మేయిన్ రోడ్డుపై ఉన్న విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లను నరికివేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సింగరేణి కాలనీలో చెట్ల కొమ్మలు తాకడంతో విద్యుత్ తీగలు తెగిపోయి పడుతుండడంతో కాలనీల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే తీసివేయడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో మట్టికుప్పల తొలగింపు



మట్టికుప్పలను తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

అమీర్‌పేట, జనవరి 5, మనం న్యూస్: డివిజన్‌లో రోడ్ల పక్కన పేరు కుపోయిన మట్టికుప్పల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టామని అమీర్‌పేట కార్పొరేటర్ నామన శేషుకుమారి తెలిపారు. శనివారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న మట్టికుప్పలు, వ్యర్థాలను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగిం చారు. తొలగింపు పనులను కార్పొరేటర్ దగ్గరుండి పర్యవేక్షించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ చెత్త, మటి టకుప్పలు రోడ్ల పైక్కన పేరుకుపో తుండడం వల్ల స్థానికులతో పాటు వాహనదారులు ఇబ్బందులు పడుతున్న ట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఫిర్యాదులపై స్పందించిన తక్షణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ స్పష్టం చేశారు. వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : తీగల



గోధాములను సందర్శించిన ఎమ్మెల్యే తీగల కృష్ణారెడి

బాలాపూర్, జనవరి 06, మనంన్యూస్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ గోధామును సందర్శించి, గోధాముకు వచ్చిన మక్కలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని రానున్న బడ్జెట్‌లో రైతుల కోసం వ్యవసాయ బడ్జెట్ ప్రత్యేకంగా ప్రవేశ పెట్టి రైతుల నుంచి నేరుగా గిట్టుబాటు ధరకు పంటలను ప్రభుత్వమే కొనగోలు చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వ గోధాములు నిర్మించడం వ్యర్థమని, అసలు వ్యవసాయమే ఉందా అని ప్రశ్నించిన వారికి సరైన సమాధానమని ఈ గోధాములను చూస్తే వారికి తెలుస్తుందని ఎద్దేవ చేశారు. ఈ గోధాముల వలన స్థానికంగా ఉండే ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని, మహేశ్వరం నియోజకవర్గానికి మొత్తం మూడు గోధాములు మంజూరు కాగావాటిలో రెండు పూర్తిగా నిర్మాణం జరిగి వినియోగంలో ఉన్నాయని, మరో గోధాము నిర్మాణంలో ఉందని తెలిపారు. ఈ గోధాముల వలన మార్కెట్ కమిటీలకు ఆధాయం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ నగరపంచాయితీ చైర్మెన్ సామనర్సింహ్మగౌడ్, వైస్‌చెర్మెన్ చిగురింత నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్‌లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నగరపంచాయితీని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

– ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడి

బాలాపూర్, జనవరి 06, మనంన్యూస్: బడంగ్‌పేట్ నగరపంచాయితీని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం అని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం బడంగ్‌పేట్ నగరంపంచాయితీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ ఫండ్ క్రింద వార్డు 4,5,6 వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణానికి రూ. 46 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విస్తరిస్తున్న కాలనీలకు మౌళిక వసతుల కొరకు ప్రత్యేక నిధులు తీసుకరావడం కొరకు కృషిచేస్తున్నామని తెలిపారు. శుక్రవారం సాహెబ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ శాఖ మంత్రి తారకరామారావుతో ప్రత్యేక నిధులకోసం చర్చించడం జరిగిందని దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ తగిన నిధులను కెటాయిస్తామని తెలిపారని అన్నారు. బడంగ్‌పేట డంపింగ్‌యార్డ్ గురించి కూడా మంత్రి దృష్టికి తీసుకరావడంతో కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారని అన్నారు. మార్చ్ 01 కల్లా ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా నల్లా ద్వారా త్రాగునీరు ఇచ్చి తీరుతామని తెలిపారు. జనవరి 01 నుండి రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్, రైతులకు ఎకరాకు రూ. 8 వేలు ఇస్తున్నామని రైతుల పంటలకు మార్కెట్ యార్డ్‌లలో గిట్టు బాటు ధర కల్పించే విధంగా చూస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా బడంగ్‌పేట్ నగరపంచాయితీ అభివృద్ధి చెందుతుందని మార్చ్ లోగా ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి పనులు కొనసాగించే విధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ నగరపంచాయితీ చైర్మెన్ సామనర్సింహ్మగౌడ్, వైస్ చైర్మెన్ చిగురింత నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్‌లు శారద సత్యనారాయణ, రాళ్ళగూడెం సంతోషి శ్రీనివాస్, గుర్రం ప్రసన్న రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రాం శేఖర్, యాదగిరి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, పుట్టగల సంతోష్, రైతు సమన్వయ కమిటీ మహేశ్వరం కో. ఆర్డినేటర్ పరిగి రాఘవేందర్‌రెడ్డి, కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



విజేతలను అభినందిస్తున్న పాఠశాల చైర్మెన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి

తుర్కయాంజాల్, జనవరి 06, మనంన్యూస్: విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత నెల 30న నల్గొండ జిల్లాలో నిర్వహించిన ప్రో.జయశంకర్ –తెలంగాణ క్రికెట్ టోర్నమెంట్ అండర్ –14 ట్రోఫిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడ లోని శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పలు జట్లపై విజయం సాధించి రన్నరప్ ట్రోఫీని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ట్రోఫి విజేతలను శనివారం పాఠశాలలో చైర్మెన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వర్‌గుప్త, డైరెక్టర్‌లు చింతల వీణ, బిట్ల శైలజ, ప్రిన్సిపల్ ఎలిజబెత్, కో.ఆర్డినేటర్స్ సత్యవతి, జ్యోతి అరోర, దీపిక, హెచ్‌ఆర్ మేనేజింగ్ పూర్ణిమ, శైలజ, క్యాంపస్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వరాల జల్లుపై హర్షం వ్యక్తం చేసిన రామ్మోహన్‌గౌడ్

వనస్థలిపురం, జనవరి 06, మనంన్యూస్: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి అత్యధికంగా వరాల జల్లు కుర్పించడం పట్ల ఎల్బీనగర్ నియోజకవర్గ టీఆర్‌ఎస్ ఇంచార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్‌ల సమస్యలను పరిష్కరిస్తామని, స్కైవేలు, అండర్ పాసు నిర్మాణానికి రూ. 440 కోట్ల నిధులు కెటాయించడంతో ఎల్బీనగర్ రూపురేఖలు మారే పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ట్రంక్‌లైన్ నిర్మాణానికి నిధులు కెటాయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో మురుగు సమస్య ఉండదని ఆయన పేర్కొన్నారు. సభను విజయవంతం చేసిన నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్‌గౌడ్

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామచంద్రా రెడి

అమీర్‌పేట, జనవరి 6, మనం న్యూస్: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ శ్రీధర్, జిహెచ్ఎంసి అధికారులతో శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ధూద్ ఖానా బస్తీలో కమ్యూనిటీ హాలు, జూబ్లీహిల్స్ ఫిలింనగర్‌లోని వినాయక్‌నగర్, గురుబ్రహ్మనగర్, జ్ఞాని జైల్‌సింగ్‌నగర్, గౌతంనగర్, బసవతారకనగర్‌లో రోడ్డు పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే చింతల జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఈఈ చిన్నారెడ్డి, ఈఈ వెంకటేశ్, డిప్యూటీ ఈఈ హరేరామ్, ఈఈ రమేశ్, ఏఈ వినిల్ గౌడ్, రాములు నాయక్, చంద్రా తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి బీజేపీ కృషి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

అమీర్‌పేట, జనవరి 6, మనం న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎస్‌మోర్చా సనత్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సనత్‌నగర్ డివిజన్‌లోని బిజెపి కార్యాలయంలో ఎస్‌సీ మోర్చా నాయకులు వై.శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు వై.నర్సింగరావు, శ్రీశైలం గౌడ్, కర్రె భాస్కర్, జి.వి.సుమన్, సంతోష్, జి.వి.నవీన్, శరత్, అనిల్, ప్రభాకర్, రేవంత్, ఐలయ్య, గోవింద్, రాజ్, సాయికుమార్ తదితరులు హాజరయ్యారు.



సనత్‌నగర డివిజన్‌లోని అల్లావుద్దీన్ కోఠి బస్తీ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన అబ్దుల్ అక్బర్‌ను అభినందిస్తున్న రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొలను లక్ష్మిబాల్‌రెడ్డి, టిఆర్‌ఎస్ నాయకులు ఖుద్దూస్, బాల్‌రెడ్డి, నరేందర్ తదితరులు.

(అమీర్‌పేట, మనం న్యూస్)

గ్రామాల్లో పౌర సరఫరా శాఖాధికారుల ఆకస్మిక దాడి

గృహవసరాలకు వినియోగించే సిలిండర్‌ను...

వాణిజ్య అవసరాలకు వాడుతున్న 22 సిలిండర్‌లు స్వాధీనం

అక్రమంగా వినియోగించిన వారిపై కేసులు నమోదు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ : శామీర్‌పేట మండలం లోని శామీర్‌పేట గ్రామం, తుర్కపల్లి గ్రామాలలోని పలు ఫాస్ట్‌ఫుడ్ , హెటల్స్‌లపై శనివారం జిల్లా పౌర సరఫర శాఖా అధికారులు, సిబ్బంది ఆకస్మిక దాడి జరిపారు. ఈ దాడిలో గృహవసరాలకు వినియోగించే సిలిండర్ ను వాణిజ్య అవసరాలకు వాడుతున్న కారణంగా 22 సిలిండర్‌లను వారు స్వాదీనం చేసుకున్నారు. అంతే గాకుండా వీరిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌర స రఫరాల అధికారి మాట్లాడుతూ ఈ దాడుల నిరంతరం కొనసాగుతాయన్నారు.గృహవసరాలకు వినియోగించే సిలిండర్లను వాణజ్య అవసరాలకు వాడటం చట్ట విరుద్దమని, అదే విధంగా గ్యాస్ రి ఫిల్లింగ్ చేసినా, అక్రమ వాడకం , మరియు పీడీఎస్ రైస్ అక్రమ అమ్మకాలు, కొనుగోలు విషయాలు కూడా నేరమన్నారు అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇలా వాడుతున్న వారి వివరాలను తమకు నేరుగా గాని, వాట్సప్ ద్వారాగా ని సమాచారం అందించాలన్నారు. ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఫోన్ నెంబర్‌లు 80008301518, 8008301522, 733077444 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కుంటలో పడి మహిళ మృతి



శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : మండల కేంద్రం శామీపేటలోని శ్రీ కట్టమైసమ్మ పెద్ద చెరువు వద్ద గల నీటి కుంటలో ఓ మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రం కట్టమైసమ్మ ఆలయం వద్ద యాచిస్తూ జీవనం గడుపుతున్న లక్ష్మీ (48) నీటి కుంటలో పడి మతి చెందింది. గత 20 సంవత్సరాల క్రితం ఎక్కడి నుంచో వచ్చి శామీర్‌పేటలో తిరుగుతుండగా శామీర్‌పేటకు చెందిన పోచయ్య ఆమెతో సహజీవనం చేస్తు జీవించా రు. వారికి ఇద్దరు సంతానం ఉండగా గత 6 సంవత్సరాల క్రితం పోచయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి వారి పిల్లలను సరిగ్గ చూడటం లేదని బందువులు మండలంలోని సరస్ అనాదాశ్రమంలో చేర్పించారు. మతిస్తిమితం కొల్పోయిన లక్ష్మీ కట్టమైసమ్మ ఆలయం వద్ద యాచిస్తు జీవిస్తుంది. మూడు రోజుల క్రితం బట్టలు ఉతకడానిక వెల్లి ప్రమాదవ శాత్తు నీటి కుంటలో పడి మతి చెందవచ్చని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ గజేందర్ కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్

హైదరాబాద్, జనవరి 6(మనంన్యూస్) మాదాపూర్ పోలీస్ స్టేషన్‌పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్, శషాబాద్ ఎస్ ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా మాదాపూర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, విశ్వప్రసాద్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. డిసిపి తెలిపిన వివరాల ప్రకారం గత కోంత కాలంగా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాపై నిఘా ఉంచిన ఎస్.ఓ.టి పోలీసులు బెట్టింగ్‌లకు పాల్పడుతుండగా వారి స్థావరంపై సోధాలు జరిపి రూ 15లక్షల 28 వేల 460 రూపాయల నగదు, 3ల్యాప్‌టాప్ లు, నోట్‌ప్యాడ్ కమ్యూనికేటర్, 31 మొబైల్ ఫోన్స్, ఒక ఐడియా టివి, ఇనోవాకారుతో సహ వివిధ బ్యాంకులకు చెందిన చెక్ బుక్‌లు, డెబిట్ కార్డులు, అధార్ కార్డులను స్వాధీనం చెసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుల్లో ఒకరుపరార్ కాగా రవికిరణ్, వెంకయ్యబాబు, కసానికోటిరెడ్డి, గున్నప్పన్న అజయ్‌లను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. పరారిలో ఉన్న వెంకయ్యబాబు కోసం పోలీసులు గాలింపు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

దేశంలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి

సైదాబాద్, జనవరి 06, మనం న్యూస్: దేశంలో గవర్నర్ వ్యవస్థను రద్దుచేయాలని కాంగ్రెస్ మాజీ ఎంపీ సీని యర్ నాయకులు సర్వే సత్యనారాయణ, సిరిసిల్ల రాజయ్యలు పేర్కొన్నారు. శనివా రం చంచల్‌గూడ జైల్‌లో ఉన్న మందకృ ష్ణమాదిగను పరమార్శించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడ ుతూ తెలంగాణ గవర్నర్ ఒక పార్టీ నాయకునిగా వ్యవహరిం చడం సిగ్గుచేటని వారు అన్నారు. రాష్ట్రం లో సమస్యలు పరిష్కరించమని గవర్నర్‌ను అడిగితే గవర్నర్ చెప్పిన సమా.దానాలు అధికార పార్టీకి కేసీఆర్ కు వక్తలాగ ఉన్నాయని ఎద్దెవ చేశారు. కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తు న్నారని ఉద్యమకారులను, ప్రతిపక్ష పార్టీలను అనుగదొక్కడానికి ప్రయత్నిస్తు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని త్వరలోనే రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

సిటిజన్స్ ఆధ్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరణ




క్యాలండర్‌ను అవిష్కరిస్తున్న ఉప్పల్ డిసి డాక్టర్ యాదగిరి రావు

ఉప్పల్ జోన్, జనవరి 6 (మనం న్యూస్) : యుసీడీ వింగ్ అధ్వర్యంలో ఆసరా సినీయర్ సిటీజన్స్ సమావేశం ఉప్పల్ డిసి డాక్టర్ యాదగిరి రావు అధ్వర్యలో జరిగింది. ఈ సమవేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా వార్డులలో సినీయర్ సిటీజన్స్ సేవలు అధ్భుతమని వారికి జీహెచ్ఎంసి వారు తొడ్పాటు నందించాలన్నారు. ఈ సందర్భంగా సినీయర్ సిటీజన్స్ వారి క్యాలండర్ ఉప్పల్ డిసి డాక్టర్ యాదగిరి రావు అవిష్కరించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృత్యువాత

ఘట్‌కేసర్, జనవరి 06, (మనంన్యూస్): ఘట్‌కేసర్ మాధవరెడ్డి బ్రిడ్జి వద్ద అనుమానస్పద స్థితిలో రైలే ఢి కొని మృతి సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... అనుమానస్పద స్థితిలో చనిపోయిన వ్యక్తి ఓల్డ్ రామాంతాపూర్‌కి చెందిన సంతోష్ (26) అనే వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. పోలీసులు సంఘటన స్థాలానికి చేరుకుని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసేకుని ధర్యాప్తు చేపట్టారు. మృతుడి యెక్క వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహన్ని గాంధి ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రాంపూర్‌లో ఇల్లు దగ్ధం



పొగతో నిండిపోయిన ఇల్లు

కోట్‌పల్లి జనవరి 6 మనం న్యూస్: కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని బస్‌స్టాండ్ సమీపంలో శనివారం రోజున మద్యాహ్నం సమయంలో ఇస్మాయిల్ ఇంట్లో మంటలు చెలరేగాయి. ఆ ఇంట్లో కందిపొట్టును నిల్వ ఉంచారని, గుర్తు తెలియని వ్యక్తులు పొగ త్రాగి అందులో వేయడం వల్ల ఈ ఘటన చోటుచేసుకుందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం గ్రామ ంలో ఉన్నటువంటి ప్రజలు గ్రహించి వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగ వారు ఫైర్ ఇంజన్‌తో మంటలను ఆర్పడం జరిగిందన స్థానికులు తెలిపారు.

బుద్ది మాంద్యం గల బాలుడి అదృశ్యం



బాలుడు అరవింద్(ఫైల్‌ఫోటో)

చందానగర్, జనవరి 6, మనం న్యూస్ : బుద్ది మాంద్యం గల బాలుడు అదృశ్యం అయిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్ బాలాజీనగర్‌లో నివసించే రఘురాం కుమారుడు అరవింద్ (14) బుద్ది మాంద్యం గల బాలుడు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిపోయిన అతను తిరిగి రాలేదు. బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లలను కొట్టిన డ్యాన్స్‌మాస్టర్

బాలల హక్కుల సంఘం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

గడ్డిఅన్నారం, జనవరి 06, మనంన్యూస్: పిల్లలు సరిగ్గా డ్యాన్స్ు లు చేస్తలేరని విచక్షణ రహితంగా డ్యాన్స్ మాస్టర్ కొట్టిన సంఘటణ సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెలి తే కొత్తపేటలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభాకర్ అనే డ్యాన్ మాస్టర్ పిల్లలకు డాన్స్ నేర్పించేవాడు. శనివారం నాల్గోవ తరగతి విద్యార్థులకు డ్యాన్స్ నేర్పిస్తుండగా సరిగ్గా చేయడం లేదని విద్యార్థులను చితిక బాదాడు. ఈ సంఘటనలో అక్షయ అనే విద్యార్ధి చెవి పై తీవ్రగాయం అయ్యింది. బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షులు అచ్యుతరావు సరూర్‌నగర్ పీఎస్‌లో పిర్యాదు చేయ గా సరూర్ నగర్ పోలీసులు చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శోభ పట్వారీ, డ్యాన్స్ మాస్టర్ ప్రభాకర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

రైల్వేస్టేషన్‌లో లిఫ్టుల ఏర్పాటుకు కృషి

• మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ :మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం వారికి అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు చీమకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం టీపీసీసీ కార్యదర్శి బోనగిరి సురేష్‌యాదవ్ ఎంపీ మల్లారెడ్డిని ఆయన కార్యాలయంలో కలుసుకుని మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, దీనికి ఎంపీ తన నిధులను మంజూరు చేయాలని ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీకి వినతిపత్రం అందచేశారు. దీనికి స్పందించిన ఎంపీ మల్లారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా సమస్య పరిష్కరించి, రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం అనేది తన బాధ్యత అని చెప్పారు. 1వ నెంబర్ ప్లాట్ ఫామ్, 3వ నెంబర్ ప్లాట్ ఫామ్ వద్ద లిఫ్టలు ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నేత , టీపీసీసీ కార్యదర్శి సురేష్ యాదవ్ తన వినతిపత్రం సమర్పించారన్నారు. వీటి ఏర్పాటుకు రూ 85 లక్షల వ్యయం అవుతుందని, దీనికి తన నిధులు కేటాయిస్తానన్నారు. అయితే ఇది రైల్వే శాఖకు సంబంధించినందునా, తన దృష్టికి తీసుకు వచ్చిన ఈ (రైల్వేస్టేషన్‌లో లిఫ్టల) సమస్యలను రైల్వే ఉన్నతాధికారుల దృ ష్టికి తీసుకు వెళ్లి సాధ్యమై నంత త్వరలో ఆ సమస్యను పరిష్కరిస్తా నని ఎంపీ హామీనిచ్చారు. ఈ సందర్భంగా సురే ష్‌యాదవ్ మాట్లాడుతూ.. అతిపు రాతనమైన మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌నుండి పలు రాష్టాలకురైళ్లు రాకపో కలు సాగిస్తుంటాయన్నారు. అయితే ఇక్కడ లిఫ్ట్ లేక పోవడంతో మృద్ధులు, మహిళలు, చిన్నారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిజా మాబాద్ ఎంపీ కవిత తన నియోజకవర్గంలో రైల్వేస్టేషన్‌లలో ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించి ప్లాట్ ఫామ్‌ల వద్ద లిఫ్టలు ఏర్పాటు చేశారని, మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో కూడా లిఫ్టలు ఏర్పాటు చేయాలని తాను ఎంపీ మల్లారెడ్డిని కోరినట్లు సురేష్‌యాదవ్ పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డిబీ దేవేందర్, యాద గిరి, వెంకటేష్, అజయ్ తదితరులు ఉన్నారు.



ఎంపీ మల్లారెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న సురేష్‌యాదవ్

దశల వారీగా సమస్యలు పరిష్కారం

• కార్పొరేటర్ జితేందర్‌నాథ్



పాదయాత్ర చేసిన కార్పొరేటర్ జితేంద్రనాథ్ , అధికారులు

అల్వాల్, జనవరి 6, మనం న్యూస్ : మచ్చబొల్లారం డివిజన్‌లోని డీఏడీ కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అన్నారు. శనివారం ఆయన ఆ కాలనీలో పాదయాత్ర చేసి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తన శాయ శక్తులా కృషి చేస్తానని చెప్పారు. కాలనీ వాసులు తనకు విన్నవించిన సమస్యలను నిధుల లభ్యతను బట్టి దశల వారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో డీఈ ప్రసాద్, ఏఈ విజయేందర్, శానిటరీ, వీధి దీపాలు విభాగాల అధికారులు, సిబ్బంది జలందర్‌రెడ్డి, మహేందర్, రమేష్, కాలనీ అధ్యక్షుడు సురేందర్, శ్రీశైలం, శరవన్, సాయిలు, వెంకటేష్, టీఆర్ఎస్ నాయకులు , వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



మచ్చబొల్లారం డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం నార్త్ జోనల్ కమిషనర్ శంకరయ్యకును కార్పొరేటర్ జితేందరనాథ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు కలుసుకుని వినతిపత్రం అందచేశారు. మోతుకుల కుంట నుండి కోట చెరువు వరకు లింక్, పంచశీల సిటిజన్స్ కాలనీ నుండి హైటెన్షన్ లైన్ వరకు రోడ్డు డివైడర్ ఏర్పాటు, కార్తీక సంఘం కమ్యూనిటీ హాల్ , రోడ్డు , యుజీడి సమస్యలను పరిష్కరించాలని తమ వినతిపత్రంలో పేర్కొన్నారు.

(అల్వాల్, మనం న్యూస్)

నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తాం

• జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీ

అల్వాల్, జనవరి 6, మనం న్యూస్ : కౌకూర్‌లోని భరత్‌నగర్ మల్లారెడ్డి కాలనీ, రాజీవ్ గృహ కల్ప, వాంబే గృహాల పరిసరాలలో జలమండలి అధికారులు, బీజేపీ నాయకులు పర్యటించారు. జలమండలి అల్వాల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీ, ఏఈ, రామకష్ణ, ఎల్ అండ్ టీ ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ గృహ కల్ప వద్ద ఉన్న వాటర్ ట్యాంక్,స్టోరేజీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలం నాటికి నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత తుడిమెల్ల మల్లికార్జున్, నాయకులు ప్రదీఫ్, సాయిగౌడ్, అలకుంట శ్రీను, రమేష్, కిషన్, అనిల్ ,రాహుల్, మహేష్, సాయి, స్వప్న, లలిత తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

– తటకం రమేష్‌శర్మ

కీసర, జనవరి 06, మనంన్యూస్ : కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర ఆలయ నూతన చైర్మన్‌గా తటకం రమేష్‌శర్మ శనివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఎంబసీ చైర్మన్ తడూరి శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్ద పీఠ వేసుదని అన్నారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ వచ్చే నెల లో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఎంఈఒపీ సుజాత, యంపి టిసలు రమేష్‌గుప్తా, జంగయ్యాయాదవ్, మోర రవికాంత్ నాయకులు, సర్పంచ్ గణేశ్, ఉప సర్పంచ్ శ్రావణ్, ప్రజా ప్రతినిధులు, వంశపారంపర్యం కుటుంబ సభ్యులు ఆలయ ధర్మకర్తల పలక మండలి సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న రమేష్‌శర్మ

మల్కాజగిరి సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే , అధికారులు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ : అభివృద్ధి పనులను శర వేగంగా పూర్తి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పందర్శించారు. ఇటీవల కాలంలో మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట వివిధ సమస్యలపై , టౌన్ ప్లానింగ్‌లో అవినీతి ఆరోపణలపై సర్కిల్ కార్యాలయం ఎదుట పలువురు నిరసనలు వ్యక్తం చేసిన దరమి ళా ఎమ్మెల్యే ఆకస్మికంగా కార్యాలయాన్ని సందర్శి ంచడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెలే కనకారెడ్డి, మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలి ంచి, అవినీతి ఆరోపణలపై కూడా అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ వేణుగోపాల్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులతో పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులపై ఇటీవల వెల్లువెత్తుతున్న అవి నీతి వ్యవహారాలు,కర పత్రాల విడుదలపై దీని వెనుక తతంగంపై ఆరా తీశారు. సర్కిల్ పరిధి లోని వివిధ డివిజన్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చర్చించారు. సర్కిల్ కార్యాలయంలో అవినీతికి చోటు లేకుండా అధికా రులు బాధ్యతగా నడు చుకోవాలని సూచి ంచారు. ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని, ఎన్నికలు సమీపిస్తున్నందునా ధీర్ఘకాలిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పను లపై సమీక్షించారు. వివిద కాలనీలు, బస్తీల నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశిం చారు. సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్‌లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు పంపాలని, పెండింగ్ పనులు సత్వరమే పరిష్కరిం చాలని ఆదేశించారు. అనంతరం మల్కాజిగిరి పట్టణ పరిధిలోని వివిద ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలిం చారు. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం సమీప ంలో నూతనంగా చేపడుతున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలిం చారు అదే విధంగా నేరేడ్‌మెట్‌లోని ఎల్‌బీనగర్‌లో చేపడుతున్న ఎమ్మెల్యే అధికార భవనం(క్యాంప్ కార్యాలయం) నిర్మాణ పనులను పర్యవేక్షిం చారు.ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్ ఎన్. జగధీష్‌గౌడ్, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ వేణుగోపాల్, తహసీల్ధార్ ఆశ్వక్ ఆహ్మెద్ , టీఆర్ ఎస్ నాయకులు పరుశురామిరెడ్డి, సతీష్, జికె హనుమంతు రావు, చంద్రకాంత్, సంతోష్ రాందాస్, ఉపేందర్, సురేష్, భిక్షపతి పాల్గొన్నారు.



ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

టీ మాస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



సంతకాల సేకరణ చేపట్టిన నాయకులు

ఘట్‌కేసర్, జనవరి06,(మనంన్యూస్): అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో సమస్యల పరిష్కారానికై టీ మాస్ అధ్వర్యంలో కాలనీ ప్రజలతో సంతకాల సేకరణ చేయ్యడం జరిగింది. ఈ సంధర్భంగా టి మాస్ మండల కన్వీనర్ ఎన్.సబిత మాట్లాడుతూ... రాజీవ్ గృహకల్ప కాలనీలో నివసించే ప్రజలకు శ్మశాన వాటిక కూడ లేదని అన్నారు. ఎవరైన చనిపోతే ఎక్కడ దహనం చేయ్యాలో తెలియక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎవ్వరైన చనిపోతే రాజకీయ నాయకులను భ్రతిమాలుకుని దహనం చేస్తున్నామని అన్నారు. గతంలో శ్మశాన వాటిక కోసం అమరణ నీరాహదీక్షలు చెస్తే అప్పటి ఎమ్మార్వో వెంటనే స్పందించి కొంత ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ పత్రికా ప్రకటన చేసారు. కాని ఇప్పటి వరకు శ్మశాన వాటికకు భూమిని చూపించలేదన్నారు. అలాగే కాలనీ ప్రహరి గోడ, షాపింగ్ కాంప్లెక్స్, రాత్రి సమయాలల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని, బ్యాంకు రుణాలు కట్టాలని వేదిస్తున్నారు కావున రద్దు చేసినా జిఓ లను వెంటనే విడుదలచెయ్యాని, అర్హులైన వారందరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని, కరెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరి సంతకాల సేకరణ చేసి అధికారులకు ఇస్తామని వెంటనే సమస్యలపై సంతకాల సేకరణ చేసి అధికారులకు ఇస్తామని అన్నారు. వెంటనే సమస్య పరిష్కరించలేని యెడల జనవరి 19నాడు ఎమ్మార్వో కార్యాలయంను ముట్టడిస్తామని, అమే అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ.నిరంజన్, కే.అలివేలు, అరుణ, పూలమ్మ, నాగమణి, యాదగిరి, ప్రభాకర్, దేవేందర్, రమేష్, సునీత పాల్గోన్నారు.

పరిసరాల పరిశుభ్రతకీ అందరూ సహకరించాలి



కమలానగర్‌లో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న కార్పొరేటర్

ఏఎస్‌రావునగర్, జనవరి 6, మనం న్యూస్ : పరిసరాల పరిశుభ్రత అందరూ సహకరించాలని ఏ ఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ పావనీరెడ్డి కోరారు. ఉదయం డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని పారిశుద్య సిబ్బందితో కలిసి పలు వీదులు, కూడళ్లలో చెత్తను ఊడ్చి తొలగింప చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావనీరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణిపాల్‌రెడ్డి, బాలరాజ్, ఎల్లారెడ్డి, పార్ధసారధి, సీఎన్ రావు, మోహన్‌రావు, మధన్,కష్ణమోహన్, రాజేశ్వర్, సురేందర్, సంగయ్య, గణపతిరెడ్డి, సాంబశివరావు, పథ్వీ, వెంకటేయ వెంకట్‌రెడ్డి, విఠలాచారీ, టింకూ, సక్కుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వద్ద టీ మాస్ ఆధ్వర్యంలో నేడు పాదయాత్ర

జవహర్‌నగర్, జనవరి 6, మనం న్యూస్: టీ మాస్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసే పవర్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా జరిగే రెండు రోజుల పాదయాత్రలో ప్రజా గాయకుడు గద్దర్ పాల్గొనన్నారని టీ మాస్ ప్రతినిధి సత్యం తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంబంధిత వివరాలను వెల్లడిం చారు. ఆదివారం బాలాజీనగర్‌లో ప్రారంభం కానున్న ఈ పాద యా త్ర డంపింగ్‌యార్డ్ పరిసర ప్రాంతాలలో జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్‌కు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

- (డీపీఓ) సురేష్‌మోహన్



జవహర్‌నగర్ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీపీఓ

జవహర్‌నగర్, జనవరి 6, మనం న్యూస్ ః జవహర్‌నగర్ గ్రామ కంఠం పరిధిలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిసామని మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) సురేష్‌మోహన్ అన్నారు శనివారం జవహర్‌నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న సర్వే విషయాన్ని సర్పంచ్, కార్యదర్శిలను అడిగి తెలుసకున్నారు. అనంతరం గ్రామంలోని రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్న ఖాళీ ప్లాట్లను పరిశీలించారు అనంతరం డీపీఓ సురేష్‌మోహన్ మాటాడుతూ.. గ్రామ కంఠంలో నెలకొన్న సమస్య పరిష్కారం కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించామన్నారు. పంచాయతీ, రెవెన్యూ అధికారుల మధ్య గ్రామ కంఠం కోసం జరుగుతున్న సర్వేను త్వరలోనే పరిష్కరిస్తామని, ఇప్పటికే పంచాయతీ తరుపున ఏర్పాటు చేసిన నివేదికను కలెక్టర్‌కు అందచేసిన తదనంతరం కలెక్టర్ ఉత్తర్వుల మేరకు చర్యలు చేపడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మలికార్జున్, పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి, సర్పంచ్ మల్లేష్,ఉపసర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన

ఏఎస్‌రావునగర్, జనవరి 6, మనం న్యూస్ : ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్‌లో రూ 12.5 లక్షల వ్యయ ంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ పావనీరెడ్డి శనివారం శంకుస్థాపన (భూమిపూజ) చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... డివిజన్ పరిధిలో అన్ని కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు, వీధి దీపాలు తదితర సమస్యల పరిష్కరనిఇక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని దశల వారీగా పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్ది అభివృద్ధిలో ముందంజలో నిలుపుతామని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో ఏఈ సంతోష్‌రెడ్డి, భరత్, రాజు, మణిపాల్‌రెడ్డి, బాలరా జు, మురళీ పంతులు, మహిపాల్‌రెడ్డి, మనెమ్మ, సుదర్శన్‌రెడ్డి, బాల నర్సిం హ్మ టింకూ, రహీమ్, సదాలక్ష్మీ, కాలనీ వాసులు అంజిరెడ్డి, వెంకటరాజు, హనుమయ్య, మొగులయ్య, గోవింద్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పద్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పావనీరెడ్డి

కార్పొరేటర్‌ను సన్మానించిన టీఆర్‌ఎస్ నేత



కార్పొరేటర్‌ను సన్మానించిన టీఆర్‌ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి

మౌలాలి, జనవరి 6, మనం న్యూస్ : హెచ్‌బీకాలనీ టీఆర్‌ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా మల్లారెడ్డి నియమితులైన సందర్భంగా కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యను శనివారం కష్ణానగర్ కాలనీకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... డివిజన్ పార్టీ ఉపాధ్యక్షుడిగా తనను కార్పొరేటర్ నియమించినందుకు ఆయనకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ ప్రతిష్టతకు కషి చేస్తానని , తనపై నమ్మకం ఉంచి తనకీ పదవీ బాధ్యతలు అప్పగించినందుకు ప్రతేఢ్యేక కతజ్ఞతలు తెలిపారు. వారు తనపై ఉంచిన నమ్మకానిన మమ్ము చేయకుండా ప్రజలకు సేవ చేస్తానని ఈ సంద ర్భంగా ఆ యన పేర్కొన్నారు. ఈ కారక్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, ఆర్టీసీ యాదగిరి, మహిళా అధ్యక్షురాలు కష్ణవేణి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు దేవరాజ్, బాలయ్య,పీఆర్ కె రెడ్డి, రామస్వామి, బ్రహ్మాచారీ, జయమ్మ, రోజా పాల్గొన్నారు.

విశేషంగా ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



న్యూ సెంచరీ స్కూల్‌లో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

కూకట్‌పల్లి, జనవరి 6, మనం న్యూస్ : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని న్యూ సెంచరీ స్కూల్‌లో శనివారం విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ అంశాలపై విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మక శక్తిని వెలికి తీయ్యటం కోసమే ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ హరితారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వి.వెంకటరావు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి, జనవరి 6, మనం న్యూస్ : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డివిజన్‌లోని కాలనీలు, బస్తీల్లో ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, శంకర్‌లింగం, కామేశ్వరరావు, రాధాకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

అల్లాపూర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



అల్లాపూర్‌లో పర్యటిస్తున్న సబీహాబేగం

కూకట్‌పల్లి, జనవరి 6, మనం న్యూస్ : అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం, టీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎం.డి.గౌసుద్దీన్ శనివారం జేకే పాయింట్ వీధుల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లు సరిగా లేవని, డ్రైనేజీ లైన్ వేసినప్పుడు వేసిన మట్టికుప్పలు అలాగే వదిలేశారని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మట్టి కుప్పలు తొలగించాలని ఏఈ సంతోష్‌ని ఆదేశించారు. కార్యక్రమంలో అబ్దుల్‌రహీం, అల్లాపూర్ అధ్యక్షుడు వీరారెడ్డి, సంపత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఇస్మాయిల్, బలరాం పాల్గొన్నారు.

బాలానగర్ సిఐగా కిషన్‌కుమార్

బాలానగర్, జనవరి 6, మనం న్యూస్ : బాలానగర్ సీఐగా బి.కిషన్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సైబర్ క్రైం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన పి.భిక్షపతిరావు సైబర్ క్రైంకు బదిలీ అయ్యారు. నేరాల అదుపుకు కృషి చేస్తానని కొత్తగా వచ్చిన సిఐ కిషన్‌కుమార్ తెలిపారు.



పదవీ బాధ్యతలు స్వీకరించిన సిఐ కిషన్‌కుమార్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కుత్బుల్లాపూర్, జనవరి 6, మనం న్యూస్ : పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. పేద కుటుంబాలను ఆదుకోవటం కోసం ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. బాచుపల్లి మండలం నిజాంపేట గ్రామంలోని రాజీవ్‌గృహకల్పలో శనివారం పేదలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి సన్న కవితాశ్రీశైలం యాదవ్, నిజాంపేట సర్పంచ్ శనిగల ప్రమీలాసాయిలు యాదవ్, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, మేకల వెంకటేష్, ధన్‌రాజ్ యాదవ్, ఈఓ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చెరువులను ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి చేస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే వివేకా నంద, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బాచుపల్లి మండలం నిజాంపేట గ్రామంలో చేపట్టిన పాపయ్య కుంట చెరువు అభివృద్ధి పనులకు శనివారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువులు, పార్కుల అభివృద్ధితో కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఆర్యవైశ్య సంఘం కార్యాలయం ప్రారంభం

కుత్బుల్లాపూర్, జనవరి 6, మనం న్యూస్ : ఆర్యవైశ్యుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎనలేని కృషి చేస్తుందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు నేతి రాములుగుప్త తెలియజేశారు. ఆర్యవైశ్య మహాసభ బాచుపల్లి మండల కార్యాలయాన్ని శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో దారిద్ర్య రేఖకు దిగువనున్న ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బాచుపల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చీకోటి రాజేందర్ గుప్త, కుత్బుల్లాపూర్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్‌గుప్త, బాచుపల్లి మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు గీతారామకృష్ణ, కూకట్‌పల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఉప్పల శేఖర్‌గుప్త, నిజాంపేట ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి చెన్నకేశవరావు, కాప్రా మండలం అధ్యక్షుడు రవీందర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగరాజుగుప్త, రేబిల్లి శ్రీనివాస్ గుప్త, రామకృష్ణగుప్త, టి.వి.నారాయణరావుగుప్త, దేవేందర్‌గుప్త పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నేతలు

భావితరాలకు సహజ సంపదను అందించాలి

- రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న

అమీర్‌పేట, జనవరి 6, మనం న్యూస్: భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని, సహజ సంపదలను అందించాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖల మంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియం త్రణ మండలి పర్యావరణ హితం పై రూపొందించిన గోడ ప్రతులు, స్టిక్కర్‌లను మంత్రి రామన్న శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వానిదే కాదు.. పౌరులందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ దైనందిన కార్యక్రమాలను పర్యావరణహితంగా ఉండేలా మార్చుకోవాలని కోరారు. భావి తరాలకు మన మందించవలసిన అసలైన ఆస్థి స్వచ్ఛమైన గాలి, నీరు వంటి సహజ వనరులేనన్నారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలుష్య నియం త్రణ మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్ర మాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్, టీఎస్‌పీసీబీ మెంబర్ సెక్ర టరీ పి.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

చందానగర్, జనవరి 6, మనం న్యూస్ : విద్యార్థులకు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన అవసరమని మియాపూర్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మియాపూర్ లక్ష్మీనగర్‌లోని లోటస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన న్యాయసేవా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హజరై విద్యార్థులకు న్యాయ సలహాలు ఇచ్చారు. చట్టాలపై అవగాహన ఉంటే ఎలాంటి తప్పులు చేయరన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, చిన్నపిల్లలు వాహనాలు నడపరాదని తెలిపారు. చిన్న చిన్న సమస్యలుంటే ఉచిత న్యాయ సలహాలు తీసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు కూడా విద్యార్థులే మార్గనిర్దేశం చేసేవిధంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్స్‌పాల్ ప్రసాద్, ఎస్ఐ రఘురాం, మధు, హర్ష, వేణు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి దుర్గాప్రసాద్

ఘనంగా గాడియం స్కూల్ వార్షికోత్సవం

గచ్చిబౌలి, జనవరి 6, మనం న్యూస్ : గాడియం స్కూల్ విద్యా సంస్థలు ప్రారంభించి 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం నాడు గచ్చిబౌలిలోని జియ ఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించిన క్రీడా వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచటం అభినందనీయ మన్నారు. క్రీడా వార్షికోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థులు తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆహూతులను అలరించారు. తైక్వాండ్, జిమ్నాస్టిక్ వంటి యుద్ధ విద్యలు, వివిధ రకాల నృత్యాలు ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాడియం స్కూల్ ఛైర్మన్ నిత్యానంద్ రెడ్డి, డైరెక్టర్ కీర్తిరెడ్డి, ప్రిన్సిపల్ హేమ పాల్గొన్నారు.



స్కూలు వార్షికోత్సవంలో పాల్గొన్న జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో కార్పొరేటర్ పాదయాత్ర

బాలానగర్, డిసెంబర్ 6, మనం న్యూస్ : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లోని మానస సరోవర్ కాలనీ, వైశ్యాబ్యాంక్ కాలనీల్లో నెల కొన్న సమస్యలు తెలుసుకునేందుకు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ శనివారం పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో కర్రె జంగయ్య, డివిజన్ అధ్యక్షుడు ఇజాజ్, ఏఈ అరవింద్‌రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, చైతన్య, చందు, తిరుపతి, సత్యనారాయణ పాల్గొన్నారు.



హమాలీ బస్తీలో 180 ఇండ్ల నిర్మాణం : మంత్రి

అమీర్‌పేట, జనవరి 6, మనం న్యూస్: సనత్‌నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేట డివిజన్‌లోని హమాలీ బస్తీలో ప్రభుత్వం 180 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించనున్నట్లు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం హమాలీ బస్తీకి చెందిన 60 మంది లబ్ధిదారులకు ఇండ్లకు సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్లను మంత్రి తలసాని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుకైన ఇండ్లలో నివసిస్తూ, సరైన వసతులు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి కష్టాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని మరింత పెంచేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం ద్వారా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. హమాలీ బస్తీలో 180 ఇండ్ల నిర్మాణం కోసం 15.57 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. ఇండ్లను ఖాళీ చేసి ప్రభుత్వాధికారులకు అప్పగిస్తే వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, అందుకు బస్తీవాసులు సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ముషీరాబాద్ తహశీల్దార్ శైలజ, నాయకులు లక్ష్మిపతి, కుషాల్, నర్సింహ, కమల్‌కుమార్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.



పొజిషన్ సర్టిఫికెట్లను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న హిజ్రాలపై చర్యలకై వినతి

కెపిహెచ్‌బికాలనీ, డిసెంబర్ 6, మనం న్యూస్ : మూసాపేట్ నుంచి హైటెక్ సిటీ వెళ్లే రహదారిలో హిజ్రాలు దారినపోయే ప్రయాణికులను ఇబ్బందులు పెడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాలాజీనగర్ కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఆమె కూకట్‌పల్లి ఏసీపీ భుజంగరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మూసాపేట్ నుంచి హైటెక్ సిటి వెళ్లే దారిలో సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కొజ్జాలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఖైత్లాపూర్, శ్రీరామ్‌నగర్, జవహర్ నగర్, అంబేద్కర్‌నగర్‌లో నివాసం ఉంటూ డ్యూటీ చేసుకుని ఇళ్లకు వెళ్తున్న వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. జవహర్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్, యాదగిరి, రహీమ్, శ్రీను, ఇమ్రాన్, నాగరాజు, పురుషోత్తం, చిరంజీవి, శ్రీనివాస్, రమాకుమారీ, సాయికార్తీక్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడ తాయని బాలాజీనగర్ కార్పొరేటర్ కావ్యహరీష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కెపిహెచ్‌బి కాలనీ భువనవిజయం గ్రౌండ్స్‌లో రసూల్ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వార్డ్ కమిటి సభ్యులు శోభ, నాయ కులు యం. శ్రీనివాస్, రాజిరెడ్డి, మహేష్, ప్రమోద్, నవీన్, శ్రీనివాస్‌రావు, సాయి చైతన్య, మధుకృష్ణ, సాయి కృష్ణ, అరవింద్, సామ్యూల్, నరసింహ్మా నరసింహ్మానాయి, సాయి కార్తీక్, తుల్జారాం, రమాకుమారీ పాల్గొన్నారు.



ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న కావ్యహరీష్‌రెడ్డి

సండే సినిమా

హైదరాబాద్, జనవరి 06 (మనం ప్రతినిధి): తెలంగాణలోని సినిమా ప్రేమికులకు, సినిమా అంటే ఇష్టం, సినిమా నిర్మాణం అంటే ఆసక్తి ఉన్న వారికి ప్రతీ ఆదివారం పండుగ కానుంది. ప్రపంచ చిత్రాల ప్రదర్శనకు తెలంగాణ ప్రభుత్వం – భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంచాలకులు మామిడి హరికృష్ణ వినూత్నంగా ఓ కార్యక్రమాన్ని రూపొంది ంచారు. సినిమా రంగంలో అనేక అంశాలపై యువ రచయితలు, సినిమా దర్శకులు, నటులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సండే సినిమా కార్యక్రమాన్ని మొదలు పెడుతుంది. ప్రతి ఆదివారం వరల్డ్ ఫిల్మ్స్, హాలీవుడ్ సినిమాలు, ఫీచర్ ఫిల్మ్స్ ప్రదర్శనతో పాటు సీనియర్ నటులు , దర్శకులు, సాంకేతిక నిపుణులతో వారికి వర్క్ షాప్ లను నిర్వహించనుంది. సినిమా నిర్మాణ అభిరుచి , ఆసక్తి ఉన్న యువతకు రవింద్రభారతి సినిమా నిర్మాణం గురించి నేర్పించే ఓ పాఠశాలగా రూపొందుతుంది. ఈ సందర్భంగా భాషా సాంస్క తిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ... ఏ లక్ష్యం కోసం అయితే '' సినివారం '' అనే కార్యక్రమాన్ని రూపొందించామో అది నెరవేరిందన్నారు. ఆ కార్యక్రమం విజయవంతమై ఏడాది పూర్తిచేసుకుని, 160 పైగా లఘు చిత్రాలను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతిభావంతమైన యువత ఉందని వారికి ప్రపంచ స్థాయి సినిమాని పరిచయం చేసి, ప్రపంచ స్థాయి సినిమా నిర్మాణ విలువలు, విశేషాలు, మేళకువలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇవాళ్టి నుంచి రవింద్ర భారతిలోని పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో ప్రారంభం కానుంది. ప్రఖ్యాత దర్శకుడు అకిరా కురొసావా దర్శకత్వం వహించిన '' రషోమాన్ ''అనే జపాన్ సినిమాని ప్రదర్శించనున్నారు.



రిలే నిరాహారదీక్షలను విరమింపజేసిన ఎమ్మెల్యే



దీక్షను విరమింపజేస్తున్న ఎమ్మెల్యే వివేక్

పేట్‌బషీరాబాద్, జనవరి 6, మనం న్యూస్ : తమ సమస్యలను పరిష్కరించాలని రిడ్జ్ టవర్స్ అసోసియేషన్ సభ్యులు గత 11 రోజులు గా చేస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరానికి ఎమ్మెల్యే కె.పి.వివేక్ విచ్చేసి, సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చి నిరాహారదీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిలేనిరహారదీక్ష చేస్తున్న సభ్యులకు నిమ్మరసం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారం కోసమే తాను జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో సమావేశం అయినట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు ఆందోళన పడాల్సిన అవ సరం లేదన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ఛీఫ్ ప్లానర్ శ్రీనివాస్ రావు, జిహెచ్ఎంసి అధికారి నాగేశ్వర్‌రావు, జెడ్‌పి వైస్ ఛైర్మన్, ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి సన్నకవిత, నాయకులు శ్రీశైలంయాదవ్, వెంకటేశ్వర్లు, ఆగం పాండు పాల్గొన్నారు.

ఫతేనగర్‌లో కల్యాణలక్ష్మిచెక్కుల పంపిణీ

బాలానగర్, జనవరి 6, మనం న్యూస్ : ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తన కార్యాలయంలో శనివారం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు దత్తారావు, ఎల్.లక్ష్మణ్, ఎల్లయ్యగౌడ్, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్యొన్నారు.



వాంబే గృహాలను లబ్ధిదారులకు కేటాయించాలని వినతి



మేడ్చల్ కలెక్టర్ ఎంవీరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి, జనవరి 6, మనం న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వాంబే గృహాల్లో జరుగుతున్న అవకతవకలను నివారించి గృహాలను లబ్దిదారులకు కేటాయించాలని బీజేపీ నాయకులు కోరారు. బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డిని కలిసి ఈ మేరకు విజ్ఞాపన పత్రం అందజేశారు. కొంతమంది దళారులు వాంబే గృహాలను ఆక్రమించి అసలు లబ్దిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. వాంబే గృహాల్లో తిష్ట వేసిన వారిని తరలించి అసలు లబ్దిదారులకు ఇంటి నెంబర్లు కేటాయించి గృహాలు అప్పగించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి, జిల్లా కార్యదర్శి వీరమళ్ల కేశవరావు, రాములు, కృష్ణసాగర్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎల్లం



ఎల్లంనాయుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

కూకట్‌పల్లి, జనవరి 6, మనం న్యూస్ : తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్.ఎల్లంనాయుడు నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, రాజేందర్, భీమ్‌రావు, మహేష్, వెంకట్, మహేందర్, భీష్ముడు, తిరుపతిరావు, నాగు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

కూకట్‌పల్లి, డిసెంబర్ 6, మనం న్యూస్ : ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషీగూడ మహంకాళినగర్ నుండి ఎల్లమ్మబండ గాంధీ విగ్రహం వరకు రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీ ట్రంక్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ ట్రంక్‌లైన్ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యుడు రాజు, నాయకులు మున్నా, శివరాజ్, వెంకట్, సమ్మద్, రామస్వామి, వాసు, జన్నయ్య పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న దొడ్ల

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వుడ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.syndicatebank.in



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్‌ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్‌ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు: జేఎల్‌ఎం:** పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్‌ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్‌ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్‌ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్‌ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్‌ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** tstransco.cgg.gov.in

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోరరీ ఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.aiims.edu

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్): 31 పోస్టులు**

- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ): 87 పోస్టులు**

- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. **అథ్లెటిక్స్ (మెన్):** 10 పోస్టులు
2. **అథ్లెటిక్స్ (ఉమెన్):** 10 పోస్టులు
3. **బాక్సింగ్ (మెన్):** 4 పోస్టులు
4. **బాక్సింగ్ (ఉమెన్):** 5 పోస్టులు
5. **బాస్కెట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
6. **ఫుట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
7. **జిమ్నాస్టిక్స్ (మెన్):** 3 పోస్టులు
8. **హాకీ (మెన్):** 6 పోస్టులు
9. **జూడో (మెన్):** 5 పోస్టులు
10. **జూడో (ఉమెన్):** 5 పోస్టులు
11. **షూటింగ్ (మెన్):** 10 పోస్టులు
12. **షూటింగ్ (ఉమెన్):** 6 పోస్టులు
13. **స్విమ్మింగ్ (మెన్):** 8 పోస్టులు
14. **వాలీబాల్ (మెన్):** 10 పోస్టులు
15. **రెజ్లింగ్ (మెన్):** 6 పోస్టులు
16. **వెయిట్ లిఫ్టింగ్ (మెన్):** 5 పోస్టులు
17. **వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్):** 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** http://www.davp.nic.in/

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- **ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- **ప్రొఫెసర్ (హెచ్ఏజీ):** రూ.67,000 - రూ.79,000
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.



- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనెంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేదీ:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లబాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లబాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07


- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్‌మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ -4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- ఎంపిక: ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



పదిలో పర్సంటేజ్ రావాలి

పర్సంటేజ్ పెంచుటకు ప్రత్యేక ప్రణాళికలు

ఎస్ఎస్సీ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి


కోట్‌పల్లి జనవరి 6 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా ఏర్పడిన తర్వాత రెండవ సారి పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి నెలలో జరుగనున్నాయి. జిల్లాలో పదవ తరగతి పాఠశాలలు మొత్తం 290 కలవు. అందులో 160 ప్రభుత్వ పాఠశాలలు, 9 ఎయిడెడ్ పాఠశాలలు, 89 ప్రైవేట్ పాఠశాలలు, 17 కెజిబివి పాఠశాలలు, 10 గురుకుల పాఠశాలలు, 5 ఆదర్శ పాఠశాలలు కలవు, గత సంవత్సరం వికారా బాద్ జిల్లా పదవ తరగతి ఫలితాలను కేవలం 52 శాతంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. కావున ఈ సంవత్సరం మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించుటకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని 18 మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యే క ప్రణాళికతో శిక్షణ ఇస్తున్నారు. అందులో ఒక మండలం అయిన కోట్‌పల్లి మండల కేంద్ర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ప్రణాళిక వివరాలుక్రిందివిధంగా ఉన్నాయి.

విద్యార్థుల దత్తత

ఒక్కో ఉపాధ్యాయులు 5 మంది విద్యార్థులను దత్తత తీసుకొని ప్రత్యేక పఠనం రాయించడం చేస్తున్నారు.అదేవిధంగా విద్యార్థులు ఇంటి వద్దకు వెళ్ళిన తరు వాత చదువుతున్నారా లేదా అని తెలుసు కోవ డానికి మరుసటి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

ప్రత్యేక పఠన ప్రణాళిక సమయం

పదవతరగతిలో మంచి శాతాన్ని సాధించుటకు పదవ తరగతి విద్యార్థులకు ఉదయం 8ః45 నుండి 5ః30 వరకు ప్రత్యేక క్లాస్‌లు తీసుకొని పఠనం చేయించి పరీక్షలు నిర్వహిస్తున్నా రు. పాఠశా ల ప్రధానోపాధ్యాయులు చక్రాల నర్సిములు కోట్ పల్లి కేంద్ర ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మొత్తం విద్యార్థుల సంఖ్య 59 కలరు. అందులో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 31 మంది, తెలుగు మీడియం విద్యార్థులు 28 మంది. జిల్లా ఏర్పడిన తర్వాత ప్రథమ సంవత్సరంలో (2016-17) ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణ తను, తెలుగు మీడియం విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణతను సాధించారని చెప్పారు. ఈ సంవత్సరం కూడా వంద శాతం ఉత్తీర్ణతను సాధించడానికి ఉపాధ్యాయులు అందరు కష్టపడి ప్రత్యేక ప్రణాళికను చేసుకొని విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్నామని వారు తెలిపారు.



పాఠశాల గ్రౌండ్‌లో చదువుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



నోటు బుక్‌లను పంపిణీ చేసిన జ్యోతి శ్రీనివాస్‌గౌడ్

అల్వాల్, జనవరి 6, మనం న్యూస్ : ఓల్డ్ అల్వాల్‌లోని అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గొట్టి ముక్కల అఖిల్‌గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొ న్న జీహెచ్‌ఎంసీ కో ఆప్షన్ మెంబర్ గొట్టి ముక్కల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమ సేవా సంస్థ తరుపున పేద విద్యార్థులకు చేయూత నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టి ముక్కల అఖిల్‌గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ మెంబర్లు రోహిత్, మారుతీగౌడ్, రాహుల్‌గౌడ్, వార్డు మెంబర్లు పరమేష్, సువర్ణ, అంబేద్క ర్‌నగర్ అధ్యక్షుడు సీఎ న్ వెంకటేష్, గంపాల రాజు, గాజుల భాస్కర్, మధుక ర్, సుదర్శన్, సునిత, సుగుణ, సోనూ, యాదగిరి, పరమేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

- 12 దుకాణాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు
- డైరెక్టర్లు శోభారాణి, మొగులప్ప



పరిశీలిస్తున్న డైరెక్టర్లు,అధికారులు

తాండూరు టౌన్ జనవరి 6 (మనం న్యూస్): గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని సంస్థ డైరెక్టర్లు శోభారాణి, మొగులప్ప పేర్కొన్నారు. శనివారం ఆర్‌ఎంఎస్‌ఏ అధికారులతో కలిసి గ్రంథాలయం ఆవరణలోనూతనంగా దుకాణ సముదాయాన్ని నిర్మించే ందుకు పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా పాలకవ ర్గంలోనే తాండూరు గ్రంథాలయ అభివృద్ధికి నిధులు కేటాయింపునకు తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా ఎఇలు శ్రీనివాస్, లక్ష్మప్ప గ్రంథాలయ పరిధిలో ఉన్న స్థలాన్ని పరిశీలించి కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అదేవి ధంగా నిర్మాణంలో ఉన్న భవనాన్ని వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని డైరెక్టర్లు అన్నారు. పాఠకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న భవనానికి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంథపాలకుడు కిష్టప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం

కుల్కచర్ల జనవరి 6 మనం న్యూస్: మండల పరిధిలోని బొంరెడ్డి పల్లి కార్యదర్శి నర్సింలు గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య లకు మెమో జారి చేసినట్లు ఎంపిడిఓ తారిక్ అన్వర్ తెలిపారు. శనివారం మండలంలో బొంరెడ్డి పల్లి బండవెల్కిచర్ల గ్రామాలను ఆయన సందర్శించాడు. బొంరెడ్డి పల్లి గ్రామ పంచాయతి యందు వృక్ష గత మరుగుదొడ్ల యొక్క 9 మంది లబ్దీదారులకు సంబంధించిన మొదటి విడతగా 6వేల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలో జమచేయడ మైందని, లబ్దిదారుల యొక్క ఆధార్ కార్డ్, జాబ్ కార్డ్, బ్యాంక్ ఖాతా యొక్క వివరాలు సేకరించకపోవడం మరియు విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం జరిగిందని వారికి మెమో ఇవ్వడం జరిగిందని ఎంపిడిఓ తెలిపారు.

దళితులపై దాడులు ఆపాలి

కొడంగల్, జనవరి 06, మనం న్యూస్ : దళితుల పై జరిగిన దాడులకు వ్యతిరేకంగా అంబేద్కర్ చౌరస్తాలో వివిధ సంఘల నాయకులు నిరాసన తెలిపారు. మండలంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎస్‌సి, ఎస్‌టి ,బిసి, మైనార్టీ, సిఐటియు, ఎమ్ఆర్‌పిఎస్, కెఎన్‌పిఎస్, ఎమ్ఐఎమ్, సంఘల ఆధ్వార్యంలో నిరాసన తెలిపారు. టి మాస్ జిల్లా సీటరింగ్ కమిటి సభ్యుడు బుస్స చంద్రయ్య మాట్లడుతు మహరాష్ట్రలో కాషాహి గుండాలు దళితమైనార్టీల పై దాడులు ఆపాలన్నారు.ఈ దేశంలో 200 సంవత్సరాల క్రితం గీరెగావ్‌లో 500 మంది దళితులపై 28 వేల మంది హిందుత్వమాకులు దాడి చేయడం జరిగిం దాని దీన్ని నిరాసిస్తు జనవరి 1న నిరాసన తెలిపె దళితులపై కూడ నిరాసన చేప్పకుండా అడ్డుకుంటున్నారు. బిజేపి అధికారం చేపట్టినప్పటి నుండి నరేంద్ర మోడి నాయకత్వంలో బాహుజనుల పై విపరితమైన దాడులు, దౌరాజన్యలు, హాత్యలు, హాత్యచారాలు, విపరితంగా కోనాసాగుతున్నాయన్నారు. కాబట్టి వాటికి వ్యతిరేకంగా పోరాటలు ఉధ్రుత చేస్తామన్నారు. కార్యక్రమంలో టి మాస్ జాల్లా నాయకులు కారనకర్, డాక్టార్ వేంకటేశ్వర్లు, కె చంద్రయ్య, లక్ష్మయ్య,శేఖ్ ఖలిద్, గుల్షన్, సయ్యద్ మహిముద్, వేంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో

ఘనంగా యువజన ఉత్సవాలు

తాండూరు టౌన్ జనవరి 6 (మనం న్యూస్): అఖిల భారత విద్యార్థి పరిషత్ , భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శనివారం యువజన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోజరిగిన యువజన ఉత్సవాలకు యాలాల మండలం లక్ష్మనారాయణ పూర్ కూడలిలో ఉన్న స్వామి వివేకానందుని విగ్రహం నుంచి 5కే రన్ కొనసాగించారు. యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల పటేల్ రవిశంకర్, ఎబివిపి చిన్నారెడ్డి ఈ ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతీ, యువకులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆదివారం 7వ తేదీన ముగింపు కొనసాగుతుందని చెప్పారు. ఇందులో గెలుపొందిన వారికి స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకుని బహుమతులు అందజేస్తామని తెలిపారు.



వాలీబాల్ ఆడుతున్న యువకులు

న్యాయానికి లోబడి ఉంటా

- కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి

తాండూరు టౌన్ జనవరి 6 (మనం న్యూస్): న్యాయానికి లోబడి ఉంటానని కాంగ్రెస్ యాలాల మండల నాయకులు రవీందర్‌రెడ్డి తెలిపారు. గత 36 రోజులుగాపరిగి జైలులో ఉండి బెయిల్‌పై విడుదల అయ్యారు. శనివారం ఈయనను పరామర్శించేందుకు తాండూరు ఇంఛార్జి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు అక్బర్‌బాబ. సీనియర్ నాయకులు నర్సిమ్మరెడ్డి వెళ్లారు. ఆనంతరం ఆయన మాట్లాడుతు హోటల్‌లో జరిగిన సంఘటన దురదృష్టకరం.ఈ సంఘటనకు యాజమానిగా బాధ్యత వహించి న్యాయస్థానం ఆదేశాల మేరకు నడుచుకుంటానని తెలిపారు.చట్టం పకారం రక్షించేది న్యాయమే. శిక్షించేది న్యాయమే. కావున చట్టానికి లోబడి ఉంటానని చెప్పారు.

రుణాలు చెల్లించకపోతే ఆస్తులు జప్తు

- రుణలు చెల్లిస్తే సగం మాఫీ చేస్తాం
- బ్యాంకు అధికారుల నుంచి నోటీసుల జారీ

తాండూరు టౌన్ జనవరి 6 (మనం న్యూస్): ఎస్‌బిఐ (ఎడిబి) బ్యాంకు అధికారులు రుణ దారులపై నోటీసులు అస్త్రమును ప్రయోగించారు. శనివారం తాండూరు నియోజకవర్గంలోని బ్యాంకు పరిధిలోని వచ్చే గ్రామాలలో రైతులు, మహిళలకు నోటీసులు జారీ చేశారు. వారు మాట్లాడిన విధనంతో రుణదారులు భయాందోళను గురైనారు.దీర్ఘకాలిక పంటరుణాలు. డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకునన వారు ఈనెల చివరికల్లా చెల్లిస్తే సగం బాకిని మాఫీ చేస్తామన్నారు.లేకుంటే చట్టంప్రకారం ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలి

- డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి

తాండూరు టౌన్ జనవరి 6 (మనం న్యూస్ః విద్యార్థుల్లో నైపు ణ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం గౌతమి మోడల్ పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యాక్రమానికి అతిథులుగా పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు విద్యార్థులకు సమాజంపై అవగాహన పెంచాలని, సామాజిక అంశాలను తెలియజేయాలని తెలిపారు. డాక్టర్ సంపత్‌కుమార్, పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సంగారెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తాం

అమీర్‌పేట, జనవరి 6, మనం న్యూస్: శ్రీనగర్ కాలని డివిజన్‌లోని యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డి గూడలలో ఉన్న కాలనీల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. డివిజన్‌లోని శ్రీకృష్ణ దేవరాయనగర్ కమ్యూనిటీ హాల్‌లో కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటికి సమాఖ్య ప్రతినిధులు కాలనీలో తామెదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వారి ఫిర్యాదుల పై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారులు అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యల పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య చైర్మన్ త్రిపురనేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్. శివరావు, కోశాధికారి రమణదాస్, కార్యవర్గ సభ్యులు రామకృష్ణరావు, శ్రీధర్, సురేంద్రబాబు, టిఆర్ఎస్ నాయకులు నరేందర్ యాదవ్, ఖలీమ్, ఎస్‌కె.ఫయాజ్, చౌదరి శ్రీనివాస్ యాదవ్, అడుసుమిల్లి మొల్ల, విష్ణు, అల్లం శ్రీను, కిరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు

అమీర్‌పేట, జనవరి 6, మనం న్యూస్: యూసుఫ్‌గూడ డివిజన్ వేంకటగిరి, ఆర్‌బిఐ క్వార్టర్స్‌లో రూ.12.02 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, డివిజన్ కార్పొరేటర్ సంజయ్ గౌడ్‌లు రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బసవరాజ్, నర్సింగ్ దాస్, కునాల్, వెంకటేష్ యాదవ్, పెరిక రవి, గీత గౌడ్, సత్యనారాయణ, అజార్, మాధవి, బాబీ, లక్ష్మి, స్రవంతి, పంతం రాజు, హుస్సేన్, అరుణ, లీల, గోపాల్, రవి, నాగమణి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు ఇరుముడి కట్టుకొని అయ్యప్ప భక్తులు



శబరిమలకు బయలు దేరుతున్న అయ్యప్ప భక్తులు

ఉప్పల్ జోన్, .జనవరి 6 (మనం న్యూస్) : చిల్కానగర్ నుండి గణేశ్ గురు స్వామి అధ్వర్యంలో అయ్యప్ప భక్తులు ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలు దేరారు. శబరిమలకు వెల్లిన వారిలో బూర్గుల రమేశ్ గౌడ్ గురుస్వామి, పల్లె నర్సింగ్ రావు, వినయ్ రెడ్డి స్వామి, అభిలాష్ గౌడ్ స్వామి,గోపాల్ రెడ్డి స్వామి వెంకటేష్ స్వామి ,మహేందర్ రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములవుదాం



జ్ఞాపికను ఆవిష్కరిస్తున్న షిష్మా ప్రతినిధులు

అమీర్‌పేట, జనవరి 6, మనం న్యూస్: ప్రైవేటు కార్పొరేట్ సంస్థలు సమాజ సేవలో భాగస్వాములవుదామని సికింద్రాబాద్ హైదరాబాద్ ఐరన్, స్టీల్ మర్చంట్ అసోసియేషన్(షిష్మా) అధ్యక్షులు సుభాష్ అగర్వాల్ పిలుపునిచ్చారు. అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను శనివారం అమీర్‌పేటలోని మ్యారీ గోల్డ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ అసోసియేషన్‌లోని సభ్యులంతా పరస్పర సహకారంతో ఉన్నత స్థాయికి ఎదిగామన్నారు. అంతేకాకుండా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా, విద్య, వైద్య రంగాలలో పలు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేసన్ ప్రధాన కార్యదర్శి పవన్ సొంతాలియా, సహాయ కార్యదర్శి నితిన్ గోయల్, కోశాధికారి బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

చట్టంపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి



సమాచార హక్కు వికాస సమితి రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సమాచార హక్కు కమిషనర్ మడభూషి శ్రీధర్

హిమాయత్‌నగర్, జనవరి 06, మనం న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కరించుకోవడానికి సమాచార హక్కు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని సమాచార హక్కు చట్టం కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2015పై అవగాహన సదస్సు సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్తా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వికాస సమితి రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతీ ఆర్టీఐ కార్యకర్త సంఘటితం కావాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని అన్నారు. ఆర్టీఐ రూపకల్పనాధికారి డాక్టర్ సుభాష్ చంద్ర అగర్వాల్ మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం వచ్చిన తరువాత దేశంలో అవినీతి తగ్గిపోయిందన్నారు. కాచం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అవినీతి, అక్రమాలను నిరోధించడానికి దోహద పడుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి, ఎండీ. ఖలీల్, పవన్ కుమార్, విద్యాసాగర్ రావు, లక్ష్మీ, పార్థ సారధి తదితరులు పాల్గొన్నారు.

శరీర దేహదారుఢ్యం, మనో ధైర్యానికి క్రీడలు ఎంతో ఉపయోగం

ఉప్పల్ జోన్, జనవరి 6 (మనం న్యూస్) : శరీర దేహదారుఢ్యం, మనో ధైర్యానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడుతాయని ఎస్ఎస్‌బిఎంటి కన్వీనర్ అండ్ సెక్రటరీ టి. విజయ్ కుమార్ అన్నారు. సిఎస్ఐఆర్ -ఎన్‌జీఆర్ఐ హైద్రాబాద్ 49వ ఎస్ఎస్‌బిఎంటి శాంతి స్వరూప్ భట్నాగర్ మెమోరియల్ టోర్నమెంట్స్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ ప్లేయర్ అంబటి రాయుడు అధ్వర్యంలో జరిగే అవుట్ డోర్ జోనల్స్ క్రికెట్ టోర్నమెంట్స్ ఎన్‌జీఆర్ఐ హైద్రాబాద్ వారి సౌజన్యంతో సిఎస్ఐఆర్ న్యూఢిల్లీ వారి సహకారంతో ఈ క్రీడలు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడల్లో 10 సిఎస్ఐఆర్ ల్యాబరేటరీస్, 220మంది క్రీడాకారులు నాలుగురోజుల పాటు జరిగే 25-10,25-6 ఈ క్రీడల్లో వాలీబాల్‌తో పాటు క్రికెట్ తదితర క్రీడలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐఆర్-ఎన్‌జీఆర్ఐ అధ్యక్షుడు డాక్టర్ తివారి, సిఎస్ఐఆర్ ,ఎన్.జీఆర్ఐ డైరక్టర్ కె.గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల

హయత్‌నగర్, జనవరి 06 ,మనం న్యూస్: హయత్‌నగర్‌లో టీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, ధనరాజ్‌గౌడ్, జెక్క రాంరెడ్డి, మూల కిరణ్, సందుల బాల్‌రాజు, శ్రీనివాస్, జంగయ్య, గోవర్దన్, ప్రవీణ్, నాగరాజు, పార్టీ కార్యకర్తలు కలసి శనివారం క్యాలెండర్‌ను విడుదల చేశారు.



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు



హయత్‌నగర్ ఇంజాపూర్ ఆర్చ్ దగ్గర ఆన్ ఆఫ్ లేక వృథాగా పోతున్న మంచి నీరు...

హయత్‌నగర్, మనం న్యూస్



హయత్‌నగర్ ఆటోనగర్‌లో నిరుద్యోగ యువతకు 60 రోజులు శిక్షణ పూర్తిచేసుకున్న సందర్భంగా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న స్కిల్ టెక్ సంస్థ.

హయత్‌నగర్, మనం న్యూస్

గ్రామాభివృద్దే ధ్యేయం

శామీర్‌పేట సర్పంచ్ బత్తుల కిషోర్‌యాదవ్



శామీర్‌పేటలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : గ్రామాభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని శామీర్‌పేట గ్రామ సర్పంచ్ బత్తుల కిషోర్‌యాదవ్ అన్నారు. శనివారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషోర్‌యాదవ్ మాట్లాడుతూ... బస్టాప్ వద్దగల ప్రభుత్వ స్థలంలో రిజిస్ట్రాఫీసు నూతన భవనాన్ని నిర్మిచాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు మిషన్ భగీరథ నల్లాలను అందించాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాష, ఎంపిటిసి రేణుకామహేందర్ యాదవ్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ



శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : ఎక్కడైనా గహవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్య, వ్యాపార సముదాయాలలో వాడితే కఠిన క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని జిల్లా పౌరసరఫరా అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం మండలంలోని తుర్కపల్లి, శామీర్‌పేట గ్రామాలో పలు స్వీట్ దుకాణాలు, హోటల్స్, ఫాస్ట్ పుడ్ సెంటర్స్‌లలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గృహవసరాలకు ఉపయోగించే గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అక్రమంగా గ్యాస్ రీఫిలింగ్ చేసిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం అమ్మినా, కొనుగోలు చేసినా ఫిర్యాదు చేయాలని తెలిపారు. రెండు గ్రామాలలో నిర్వహించిన దాడులలో అక్రమంగా వాడుతున్న 22 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు



తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కలెక్టర్ పౌరసరఫరాల వద్ద కేసు నమోదు చేశామని వివరించారు. ఎవరైనా అక్రమంగా గ్యాస్ వాడిన, రేషన్ బియ్యం విక్రయించినా 8008301518, 8008301522, 733077444 ఫోన్ నెంబర్లకు వాట్సాప్ మేసేజ్ చేసి సమాచారం ఇచ్చిన వెంటనే అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంఒల ఎఎస్ఓ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెసపల్లో చాంపియన్‌షిప్‌కు తెలంగాణ క్రీడాకారులు

అభినందించిన శాట్స్ చైర్మన్

జనవరి 18న నేపాల్‌లో ప్రారంభం


హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్, జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్-2018కు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అభినందించారు. నేపాల్ పెసపల్లో ఫెడరేషన్ వారి అధ్వర్యంలో ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్ అండ్ జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్‌కు భారతదేశం నుండి 4 (సీనియర్ బాయ్స్, సీనియర్ గర్ల్స్, జూనియర్ బాయ్స్, అండర్-20) విభాగాలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావడం జరిగింది.

ఈ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల (జనవరి) 18 నుండి 20 వరకు నేపాల్‌లోని ఖాట్మండు నగరంలో జరగబోయే ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్ అండ్ జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. ఈ చాంపియన్‌షిప్‌లో 05 దేశాల (చైనా, ఇండియా, పాకిస్తాన్, భూటాన్, నేపాల్) నుండి దాదాపు 750 క్రీడాకారులు మరియు 50 మంది ఆఫిషియాల్ అధికారులు పాల్గొంటారు.

ఈ మెగా టోర్నీకు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను శనివారం వెంకటేశ్వర్ రెడ్డి శాట్స్ చైర్మన్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లలో పెసపల్లో క్రీడాకారులు పాల్గొని, ఉత్తమ ఫలితాలు సాధించి, భారతదేశానికి మరియు తెలంగాణ రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

డీపీఎస్ నాచారంలో కబడ్డీ పోటీలు షురూ

హైదరాబాద్: నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్) నాచారంలో శనివారం కబడ్డీ పోటీలు ప్రారంభమాయ్యాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రో కబడ్డీ స్టార్ ఆటగాడు ప్రదీప్ నార్వల్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఈ పోటీలను ఆరంభించారు. తెలంగాణ శాట్స్ చైర్మన్ అల్లీపురం





వెంకటేశ్వర్ రెడ్డి, డీపీఎస్ చైర్మన్ కొమరయ్య, డైరెక్టర్ పల్లవి, తదితరులు కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి దాదాపు 700 మంది విధ్యార్థులు పాల్గొంటున్నట్టూ నిర్వహకులు తెలిపారు.

ఘనంగా ముగిసిన గాడియం స్కూల్ వార్షిక క్రీడోత్సవాలు



హైదరాబాద్: గాడియం స్కూల్ 3వ వర్షిక క్రీడోత్సవాలను ఘనంగా ముగించింది. గాడియం స్కూల్ గచ్చిబౌలిలోని జీహెచ్‌ఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో మూడవ వార్షికోత్సవాలు (స్పోర్ట్స్) వేడుకలను అద్భుతంగా, ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించింది. సుమారు 4000 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమీషనర్ జానారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ చైర్మన్ నిత్యానంద్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ రెడ్డి, స్కూల్ డైరెక్టర్ కీర్తి రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ హేమ సూరపనేని, తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అతిథులకు అహ్వానం పలికారు. అనంతరం జరిగిన క్రీడాల్లో విధ్యార్థులు అట్టహాసంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఎంఏ, ఎంఎల్‌ఎం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్: కొన్ని సంవత్సరాల వృ త్తి నైపుణ్యాల అనుభవాన్ని కలిగిన పట్ట భద్రులను అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం తన రెండుసంవత్సరాల పూర్తీ కాల వ్యవధి కలిగిన (ఎంఏ. విద్య, ఎంఏ. సామాజిక అభివృద్ధి, ఎంఏ పౌర విధానాలు ప్రభుత్వ పాలన) మరియు ఒక సంవత్సరం పూర్తీ కాల వ్యవధి కలిగిన (ఎల్‌ఎల్‌ఎం, సామాజిక అభివృద్ధి మరియు న్యాయశాస్త్రం) కోర్సు లకై దరఖాస్తులను అహ్వానిస్తోంది. విశ్వవిద్యాలయం యొక్క విలక్షణమైన మరియు ప్రత్యేకమైన అభ్యసనానుభావాల ద్వారా మీరు ఎంచుకొన్న కోర్స్ పాఠ్యప్రణాళిక సమగ్ర అవగాననాను ఏర్పరుస్తుంది. పలు మా ర్లు నిర్వహించే పర్యటనలు, క్షేత్ర స్థాయిలో పరిశోధనలు, శిక్షణా అవకాశాలను కల్గించడం, స్వతంత్రంగా ప్రాజెక్టు పనులను ప్రోత్సహించడం లాంటి ప్రయోగాలతో సమ్మిళితం చేసిన అభ్యసనానుభావాలను ప్రతివారం అందిస్తారు. అవసరమైన వారికి పూర్తీగా లేదా పాక్షికంగా ఉపకార వేతనాలను అందించి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుంది.

నేడు టీఆర్ఎస్వి మండల కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి, జనవరి 6, మనం న్యూస్ః నేడు మిరుదొడ్డి మండల కేంద్రంలో టీఆర్ఎస్వి మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని టీఆర్ఎస్వి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ పాపాని సురేష్‌గౌడ్, మిరుదొడ్డి మండల టీఆర్ఎస్వి యువజన మండల నాయకులు బలిజ రమేష్ తెలిపారు. శనివారం మిరుదొడ్డిలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఈనెల 7 ఆదివారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో టీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండల టీఆర్ఎస్వి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల యువజన విభాగం నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మార్కెట్ కమిటి ఛైర్మన్‌కు పలువురి శుభాకాంక్షలు



పుష్పకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

పటాన్ చెరున్యూస్ (06 మనం న్యూస్) ః మార్కెటింగ్ కమిటి ఛైర్పర్సన్ పుష్పనగేష్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె నివాసానికి చేరుకున్న టిపియుఎస్ నాయకులు పుష్పగుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనంపల్లి కమల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ కమిటి ఛైర్పర్సన్గా పుష్ప నగేష్ యాదవ్ విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిపియుఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యేను కలసిన పటాన్‌చెరు సీఐ - 2

- నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ



ఎమ్మెల్యేను కలిసిన పటాన్‌చెరు సిఐ-2 రాజు

పటాన్ చెరు న్యూస్ (06 మ నం న్యూస్) : పటాన్చెరు పోలీస్ స్టేషన్కు రెండవ సీఐగా నూత నంగా బాధ్యతలు స్వీకరించిన రా జు, ఎమ్మెల్యేను కలసిశారు. ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో మహిపాల్ రెడ్డిని సిఐ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసంద ర్భంగా సిఐ2ని ఎమ్మెల్యే పుష్పగు చ్చాలతో అభినిందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తొలగించిన హోంగార్డులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

హిమాయత్‌నగర్, జనవరి06, మనం న్యూస్: తొలగించిన హోంగార్డులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డు, అపాయింట్‌మెంట్ లెటర్ లేదన్న ఒక్క సాకుతో హోంగార్డులను విధుల్లోంచి తొలగించడం సరైంది కాదన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 2002 నుంచి 2011 సంవత్సరం వరకు విధులు నిర్వహించిన బాధితుల హోంగార్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా వివిధ పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించిన హోంగార్డులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హోంగార్డులను విధుల్లోకి తీసుకునే విధంగా వచ్చే అసెంబ్లీలో లేవనెత్తి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రాంచందర్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం చిన్న సాకుతో హోంగార్డులను విధుల్లోంచి తొగించిందని, ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకొని హోంగార్డులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య

నందగోపాల్, పవన్ కుమార్, బాధిత హోంగార్డులు జైనోద్దిన్, రమేష్ గౌడ్, మనోహర్, కృష్ణం రాజు గౌడ్, చిరంజీవి, సమ్మయ్య నాయక్, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత అవకాశాన్ని ఉపయోగించుకోవాలి



నేషనల్ ఆకాడమి ఆప్ కన్‌స్ట్రక్షన్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అద్వర్యంలో శిక్షనపై మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్‌తో బాల్డర్స్ దృశ్యం

ఉప్పల్ జోన్ (మేడిపల్లి), జనవరి 06, మనం ప్రతినిధి : నేషనల్ ఆకాడమి ఆప్ కన్‌స్ట్రక్షన్ అద్వర్యంలో నిరుద్యోగ యువత, ఎలక్ట్రిషియన్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఇందులో బాగంగా శనివారం రామంతాపూర్ నేహ్రునగర్‌లో బిల్డర్స్, కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి నిరుద్యోగ యువత తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు నిరుద్యోగులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత కోసమే తాను ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. అనంతరం టీఆర్ఎస్ నాయకులు కొండా సుధాకర్ మాట్లాడుతూ... నేడు నిరుద్యోగ యువతకు బిల్డింగ్ రంగంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. చదువుతో నిమిత్తం లేకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగ అవకాశాలు మార్కెట్‌లో అవసరమన్నారు. యువత కొంచేం కష్టపడితే తమ కాళ్లమీద తాము నిలబడడమేకాకుండా మరొ పదిమందికి ఉద్యోగ అవకాశం కల్పించవచ్చని కాంట్రాక్టర్, బిల్డర్, టీఆర్ఎస సినియర్ నాయకులు కోండ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా యువతకు సూచించారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలే టీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

ఉప్పల్ జోన్ (మేడిపల్లి) జనవరి 06, మనం ప్రతినిధి : మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని ఉప్పల్ సర్కిల్ టీఆర్ఎస్ సినియర్ నాయకులు కంచమీది శీవయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శీవయ్య (పోన్నం శీవయ్య) ముదిరాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చె ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో తెలంగాణలో అతి పెద్ద పార్టీగా విజయం సాదిస్తుందన్నారు. కేసీఆర్, కేటీఆర్, మైనంపల్లి,బోంతు రామ్మోహన్, తాడూరి శ్రీనివాస్, సుధీర్రెడ్డి, భేతి సూభాష్ రెడ్డి అద్వర్యంలో పనిచేస్తూ టీఆర్ఎస్ పార్టీని మరింత బలెపెతం చేస్తూ ముందుకు తీసుకుపోతామని ఈ సందర్భంగా శీవయ్య స్పష్టం చేశారు.

ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతత కలిగిస్తుంది



జీడిమెట్ల, జనవరి 6, మనం న్యూస్ : ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం రైతుబజార్ సమీపంలోని హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ఎల్‌వి రమణ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుబ్బల లక్ష్మీనారాయణ, దంపకబోయిన శ్రీనివాస్, ప్రభు, గుబ్బల వెంకటరమణ, పటేల్, ఎల్‌ఆర్ మూర్తి, పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కాండూరి

బాలానగర్, జనవరి 6, మనం న్యూస్ : ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య పేర్కొన్నారు. శనివారం గీతానగర్‌లో నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను ఆయన ఏఈ రషీద్‌తో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే సహకారంతో ఇప్పటికే డివిజన్‌లో 80 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు వి.సులోచనారెడ్డి, కె.ఉపేందర్‌రెడ్డి, స్థానికులు చంద్రమౌళి, శ్యామ్, మందడి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మెగా హెల్త్ క్యాంపు అతిథులుగా రావాలని ఆహ్వానం



జీడిమెట్ల, జనవరి 6, మనం న్యూస్ : సుభాష్‌నగర్‌లో సోమవారం నిర్వహించే మెగా హెల్త్‌క్యాంపుకు హాజరుకావాలని ఎంపి మల్లారెడ్డిని, ఎమ్మెల్యే వివేక్‌ను, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు దేవగిరి రాజేందర్‌రెడ్డి కలిసి ఆహ్వానించారు. శేషు, నాగిరెడ్డి, శ్రీనివాస్, శేఖర్, విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్, నాయకులు నవీన్, ప్రవీణ్, వెంకట్ పాల్గొన్నారు.

చిన్నారుల టాలెంట్

అదుర్స్..

పాఠశాల దినోత్సవంలో

అలరించిన చిన్నారుల ఆటపాలు

హైదరాబాద్ సిటీ, జనవరి 6(మనం న్యూస్): స్మార్ట్ కిడ్స్చదువులు, ఆటలు, పాటలు, మాటలు, కరాటే, యోగా, డ్యాన్స్లు ఇలా ఒక్కటేమిటి.. నేటి తరం చిన్నారులు బాల్యంలోనే సకల విద్యల్లో ఆరితేరుతున్నారు. పోటీ ప్రపంచంలో మనుగడ సారించేందుకు వీరిని ఇంట్లో, పాఠశాలల్లో సానపడుతున్నారు. ఇక స్కూల్ డే రోజు వీరు ఏడాది పొడగునా నేర్చుకున్న విద్యలన్నింటినీ టీచర్లు, తల్లిదండ్రుల ముందు ప్రదర్శించి, అలరిస్తూ.. శెభాష్ అనిపించుకుంటున్నారు. ఇలాంటి ఓ స్కూల్ డే హైదరాబాదులోని కేపీహెచ్బీలోని స్మార్ట్ ఐక్యా ఇంటర్నేషనల్ స్కూల్లో కన్నుల పండువగా సాగింది. 4–7 ఏళ్ల మధ్య వయసున్న చిన్నారులు మెరికల్లా తమ టాలెంట్ ను ప్రదర్శించి అందిరినీ ఫిదా చేశారు.



శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్, జనవరి 6, మనం న్యూస్: వారాంతపు సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగంగా శిల్పారామంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకటుట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమంలో మొదటగా గణేష్పంచరత్న, కీర్తనతో ప్రారంభమై అనంతరం దక్షిణామూర్తి సోత్రం, అయ్యప్పవర్ణం, జయజనార్ధన, జనులమధ్య తిరుగాడే జగపతి లాంటి కీర్తనలతో పాటు శ్రీమతి రాధరాణి నే తృత్యంలో శిష్యబృందంచేసిన భారతనా ట్యం విశేషంగా ఆలరించింది. రాధరాణి పర్యవేక్షణలో ఆఖిల, వైష్ణవి, అనిల్, విభూతి, విభూషి,రితిక, జయ, తన్మయి, ప్రాఖల్య పలు నృత్యాలు ప్రదర్శించారు.







తండాలను ఆదర్శవంతంగా

తీర్చిదిద్దుతాం : కలెక్టర్

– ఆయా గ్రామాలలో ప్రగతిపై కలెక్టర్ ఎంవీ రెడ్డి సమీక్షా సమావేశం



మేడ్చల్ ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ ః లక్ష్మాపూర్, కేశవరం, మూడు చింతలపల్లి గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రూ 54 కోట్ల 79 లక్షల కేటాయించి 117 పనులకు మంజూరు చేశారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి తెలిపారు. అలాగే దుండిగల్, రాజబొల్లారం తండాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా నధులు మంజూరు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం అధికారుంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఈ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దే అవకావం కలిగిన ట్లుగా భావించి అధికారులు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులో నాణ్యత లోపిస్తే సహించబోబని, ప్రత్యేక అధికారులు,నోడల్ అధికారులను బాధ్యుతలను చేస్తామని ఈ విషయంలో ఎలాంటి రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల నుండి సాంకేతిక అనుమతులను పొంది , 10 రోజుల్లో అన్ని పనులను గ్రౌండింగ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశిచారు .గ్రామ ప్రజలందరికి ఉపయోగ పడే విధంగా 'కస్టం హైరింగ్సెంటర్' ఏర్పాటుకు వ్యవసాయ యంత్రీకరణ పరికరాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ఈ కస్టర్ హైరింగ్ సెంటర్లను గుర్తింపు తేవాలన్నారు. ఈ గ్రామాలలో మల్టీ పర్సస్ కమ్యూనిటీ భవనాలు, ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ కిట్స్ అందచేసి , యూత్ క్లబ్లను బలోపేతం చేయాలన్నారు. ఇంకుడు గుంతలు, మీ సేవా కేంద్రాలు, సోలార్ విద్యుత్బల్బులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజబొల్లారం తండాకు చెందిన 18 మంది యువకులకు ఈఎస్ఎస్ యూనిట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ర 50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో డీపీఓ, డీఎఫ్ఓ, డీఎంహెచ్ ఓ, పీ ఆర్ / ఆర్ అండ్బీ ఈఈలు, నీటి పారుదల, యువజన సంక్షేమ, క్రీడలు, విద్య, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు



బేగంపేట్లోని మారీగోల్డ్ హోటల్లో ఇకెబానా ప్రపంచ వార్షిక ఫ్లవర్ షోను ప్రారంభించిన సీఎస్ ఎస్పి సింగ్